# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 31, జనవరి 2023 | 16 పేజీలు


## అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలి

### కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి



2లో...

నల్లగొండ టౌన్, జనవరి 30 ప్రభాతవార్త

నల్లగొండ పట్టణం, సుందరీకరణలో భాగంగా చేపట్టిన రహదారుల విస్తరణ, అభివృద్ధి, మీడియన్, స్మార్ట్ వాటర్ డ్రైన్ పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి అధికారులు, ఏజెన్సీలను ఆదేశించారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డితో కలిసి పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఉదయం నుండి మధ్యాహ్నం

## అమలుకు నోచని.. హామీ!




2 లో..

**నడిగూడెం, ప్రభాతవార్త :** ఏళ్ల తరబడి సమస్యలు పరిష్కారం కావడం లేదు. పలు దఫాలుగా ఆందోళనలు చేపట్టినప్పటికీ పరిష్కారం కావడం లేదు. ప్రభుత్వం హామీ ఇస్తుందే తప్ప అమలు జరపడం లేదు. చాలీచాలని వేతనాలు. పే స్కేల్ లేదు. పదోన్నతులు కల్పించడం లేదు. అధిక పనిభారం. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని 2017 నుండి విలేజ్ రెవిన్యూ అసిస్టెంట్స్(విఆర్ఎ) దశల వారీగా ఆందోళన చేశారు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఎదుగుదల లేకుండా ఉద్యోగాలు చేయాల్సి వస్తుందని వాపోతున్నారు. గ్రామాల్లో రెవిన్యూశాఖకు సంబంధించి ఏ సమస్యలు ఉత్పన్నమైనా ముందుగా అధికారులకు తెలియపరిచేది విఆర్ఎలు. ఆ తరువాత అధికారులు స్పందించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతారు. గ్రామాల్లో ప్రముఖ పాత్ర వహిస్తున్న తమ సమస్యలపట్ల నిర్లక్ష్యం వహించడం సరైంది కాదని వారు అంటున్నారు.

ఏళ్ల తరబడి పరిష్కారం కాని సమస్యలు
పే స్కేల్ జీవో విడుదలకు డిమాండ్
ఆందోళనలకు సిద్ధమవుతున్న విఆర్ఏలు

సమస్యలు పరిష్కరించాలని 2022, జులై 25న రాష్ట్ర వ్యాప్తంగా విఆర్ఎలు సమ్మె ప్రారంభించారు. అదే సంవత్సరం అక్టోబర్ 12 వరకు 80 రోజుల పాటు సమ్మె చేశారు. ఈ క్రమంలో వివిధ పార్టీల నాయకులు సమ్మెకు మద్దతు ప్రకటించి న్యాయపరమైన విఆర్ఎల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమ్మె ఉద్భృతమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి మునుగోడు ఉప ఎన్నిక అవగానే ఇచ్చిన హామీ అమలు చేస్తామని సమ్మెను విరమింపజేశారు. శాసనసభలో ముఖ్యమంత్రి కెసిఆర్ విఆర్ఎలకు పే స్కేల్ ఇచ్చేందుకు జీవో జారీ చేస్తామని ఇచ్చిన హామీ నేటికీ అమలు చేయలేదు. దీంతో మరోమారు ఆందోళన చేసేందుకు విఆర్ఎలు సిద్ధమవుతున్నారు. ఫిబ్రవరి 3 నుండి బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నందున సదరు సమావేశాల్లోనైనా ఇచ్చిన హామీ అమలు చేస్తూ జీవో జారీ చేయాలని విఆర్ఎలు కోరుతున్నారు.

## కోదాడ భాజపాకు.. దిక్కెవరు?

దశ దిశ లేని నాయకత్వం
వ్యక్తిగత ప్రతిష్ఠకై తపన
క్యాడర్‌ను పెంచుకునే ప్రయత్నాలు శూన్యం
వర్గవిభేదాలతో క్యాడర్‌లో అయోమయం



2 లో..

కోదాడ రూరల్, ప్రభాతవార్త

దేశంలో మూడవసారి విజయాన్ని సాధించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్‌షా ధ్వయం గట్టి ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలో జాతీయ మీడియా సంస్థ సీ ఓటర్ సర్వేలో 72 శాతం ప్రజలు మోదీ పాలనను కోరుకుంటున్నట్లు వెల్లడించింది. రాష్ట్రంలో బిజెపి అధికారాన్ని చేజిక్కించుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలు విదితమే. రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. టిఆర్ఎస్ పాలనలో భంగపడ్డ పెద్ద పార్టీల నాయకులు బిజెపి వైపు చూస్తున్నారని ప్రచారం సాగుతుంది. కాగా కోదాడ నియోజకవర్గంలో బిజెపిలో వర్గ విభేదాలు గుప్పుమంటున్నాయనే చర్చ నియోజకవర్గ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. కోదాడ బిజెపి నాయకులు గత కొంత కాలంగా పార్టీ కార్యక్రమాలను ఇతర కార్యక్రమాలను రెండు వర్గాలుగా విడిపోయి వేర్వేగా నిర్వహించడంపై భినా ్నభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. నియోజవర్గ ఇంచార్జి కనగాల నారాయణ, సత్తుపల్లి ప్రభరి రాష్ట్ర నాయకులు కనగాల వెంకట్రామయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నూనె సులోచనతో పాటు

## గ్రే గోల్డ్ సిమెంట్ పరిశ్రమలో.. ప్రమాదం

### ఇరువురి మృతి, ఒకరికి గాయాలు





**మట్టంపల్లి జనవరి 30 ప్రభాతవార్త**

సూర్యాపేట జిల్లా మట్టంపల్లి మండలకేంద్రంలోని స్థానిక గ్రేగోల్డ్ సిమెంట్ పరి శ్రమలో సోమవారం జరిగిన ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా ఒకరికి గాయాలయ్యాయి. పరిశ్రమలోని కిలన్ వద్ద బ్యాక్‌ఫైర్ కావడంతో ప్రమాదం జరిగింది. మట్టంపల్లికి చెందిన మునగపాటి సైదులు (46), పట్టేటి సాయి(23) మృతి చెందగా మల్లెబోయినసైదు లుకు గాయాలు కావడంతో వైద్యం అందిస్తున్నారు. గ్రామానికి చెందిన ఇద్దరు పరిశ్రమలో మృతి చెందటంతో స్థానికులు, బంధువులు పరిశ్రమ గేట్ వద్ద ధర్నా చేపట్టారు.

2 లో..

## మహిళలకు అండగా షీ టీమ్స్

### ఎస్పీ అపూర్వరావు




2లో...

నల్లగొండ టౌన్, జనవరి 30 ప్రభాతవార్త

రాష్ట్రంలోనే నల్లగొండ జిల్లా షీ టీమ్ మెరుగైన పనితీరు కనబర్చి అగ్రభాగంలో ఉన్నందున ఉమెన్ సేఫ్టీ వింగ్ వారి ఆధ్వర్యంలో ఎనిమిది జిల్లాల షీ టీమ్ బృందాలకు సోమవారం ఒక్క రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ కె. అపూర్వరావు మాట్లాడుతూ తెలంగాణ



## ఘనంగా గాంధీ వర్ధంతి



వివరాలు లోపలి పేజీలో..

ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా మహాత్మా గాంధీ వర్ధంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు. గాంధీ అడుగుజాడల్లో నడిచి దేశాభివృద్ధికి కృషి చేయాలన్నారు.

# అమలుకు నోచని ప్రభుత్వ హామీ

**(మొదటి పేజీ తరువాయి..)**

ఈ నేపథ్యంలో ప్రభుత్వం స్పందించేలా ఫిబ్రవరి 1, 2న 48 గంటలు రెండు రోజుల పాటు హైద్రాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద మౌన దీక్ష చేపట్టేందుకు విఆర్ఎల జాయింట్ యాక్షన్ కమిటీ నిర్ణయించింది. అధిక సంఖ్యలో విఆర్ఎలను తరలించి మౌనదీక్ష విజయవంతానికి జెఏసి రాష్ట్ర నాయకులు కృషి చేస్తున్నారు. రాష్ట్రంలో 23 వేల మంది విఆర్ఎలు ఉన్నారు. నెలకు రూ. 10,500 వేతనం చెల్లిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో చాలీచాలని వేతనాలతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ క్రమంలోనే పే స్కేల్ ఇవ్వాలని ఆందోళన చేశారు. ప్రభుత్వం వీరందరినీ పే స్కేల్ ఉద్యోగులుగా గుర్తిస్తామని, అర్హులకు పదోన్నతులు కల్పిస్తామని, 55 ఏళ్లు నిండిన విఆర్ఎల వారసులకు ఉద్యోగాలు ఇస్తామని శాసనసభలో ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ విఆర్ఎలను ఇతర శాఖలకు పంపిస్తూ రెగ్యులర్ చేస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీ కూడా అమలు కాలేదంటున్నారు. అంతే కాకుండా విఆర్‌వోల వ్యవస్థ రద్దు చేయడంతో వారు నిర్వహించిన విధులన్నీ విఆర్ఎలే నిర్వహిస్తున్నారు. దీంతో పనిభారం పెరిగింది. పే స్కేల్, పిఎఫ్, ఇఎస్ఐ, హెల్త్ కార్డులు, ఉద్యోగ భద్రత, పదోన్నతులు, మెటర్నిటీ, క్యాజువల్ లీవ్స్ తదితర సమస్యలు పరిష్కరించాలని వారు చేపట్టిన సమ్మె ముగిసి 100 రోజులు గడిచింది. ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో సమస్యలు పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి 2022, సెప్టెంబర్ 6న తీసుకెళ్లారు. అదే విధంగా ఈ ఏడాది జనవరి 23న ముఖ్యమంత్రికి లేఖ కూడా రాశారు. విఆర్ఎలతో చర్చలు జరిపి వెంటనే సమస్యలు పరిష్కరించాలని సదరు లేఖలో వీరభద్రం పేర్కొన్నారు. ప్రభుత్వం చర్చలకు పిలుస్తుందేమోనని విఆర్ఎలు కొంత కాలంగా ఎదురు చూస్తున్నారు. బడ్జెట్ సమావేశాలకు ముందు మౌనదీక్ష చేపట్టి అప్పటికీ పరిష్కారం కాకపోతే ఆందోళన కార్యక్రమ కార్యాచరణను తిరిగి రూపొందించేందుకు విఆర్ఎల జాయింట్ యాక్షన్ కమిటీ సిద్ధమవుతుంది. ప్రభుత్వం బడ్జెట్ సమావేశాల్లో స్పష్టమైన హామీ ఇస్తుందన్న ఆశతో విఆర్ఎలు ఎదురుచూస్తున్నారు.

# కోదాడ భాజపాకు దిక్కెవరు

**(మొదటి పేజీ తరువాయి..)**

మరి కొంత మంది ఒక వర్గంగా కోదాడ పట్టణ బిజెపి అధ్యక్షుడు నకిరేకంటి జగన్, జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్, జిల్లా కార్యవర్గ సభ్యులు హనుమంతరావు, ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి బొలిశెట్టి కృష్ణయ్యలు మరొక వర్గంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. నియోజకవర్గంలో బిజెపి బలంగా ఉందని ఎవరికి వారు గొప్పలు చెప్పుకోవడమే సరిపోతుందని కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. రాష్ట్ర స్థాయి నాయకులు వచ్చినప్పుడు కార్యక్రమాలను కలిసి నిర్వహిస్తున్నప్పటికీ ఇతర సందర్భాలలో కలవడం లేదు. నియోజకవర్గ వ్యాప్తంగా వర్గ విభేదాలతో నాయకులు ఎవరికి వారు తమ వ్యక్తిగత గుర్తింపు కోసం ప్రయత్నిస్తున్నారు తప్ప గ్రామాల్లో కేడర్‌ను పెంచడానికి ప్రయత్నం చేయడం లేదని గ్రామాల్లో కార్యకర్తలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. దేశ ప్రధాని మోదీ తల్లి హీరాబెన్ మృతి చెందినప్పుడు నివాళులర్పించే కార్యక్రమంలో ఒక వర్గం మాత్రమే పాల్గొనడం, మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో మరొక వర్గం పాల్గొనకపోవడం, నేతాజి జయంతి కార్యక్రమాన్ని ఒక వర్గం వారు పార్టీ కార్యాలయంలో నిర్వహిస్తే మరొక వర్గం వారు పట్టణంలోని ఒక చౌరస్తాలో నిర్వహించడం గమనార్హం. ఈ విధంగా ఏ కార్యక్రమంలో కూడా రెండు వర్గాలు కలిసి పాల్గొనడం లేదు. ఇటీవల జరిగిన మునుగోడు ఉప ఎన్నికల్లో పోటీ చేసి తాను నైతిక విజయాన్ని సాధించారని ప్రకటన చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పట్టణంలోని బిజెపి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఒక వర్గమే పాల్గొనడం చర్చనీయాంశంగా మారింది. రాజగోపాల్‌రెడ్డి అధిష్టానం ఆదేశిస్తే ఎక్కడి నుండైనా పోటీ చేస్తానని, కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో ప్రతి కార్యక్రమానికి వస్తానని విస్తృత పర్యటనలు చేస్తానని చెప్పడం రాజకీయ వర్గాల్లో చర్చకు దారి తీసింది. కాగా ఖమ్మం జిల్లాలో అధికార పార్టీలో భంగపడ్డ బడా నేత కన్ను కోదాడపై పడడం జిల్లా భౌగోళిక స్వరూపంలో కోదాడ నియోజకవర్గం దగ్గరగా ఉండడం సదరు బడా నేత కోదాడ నియోజకవర్గం రాజకీయాలపై ఫోకస్ చేసినట్లు మీడియా కథనాలు రావడం వాటిపై అధినేత ఆరా తీయడం ప్రాధాన్యత సంతరించుకుంది. సదరు నేతకు కోదాడ నియోజకవర్గ అధికార పార్టీ నేతకు బంధుత్వం ఉండడం ప్రాధాన్యత సంతరించుకుంది. సాధారణ ఎన్నికలకు సంవత్సరం మాత్రమే గడువు ఉండడంతో రాష్ట్రంలో ఎన్నికల వేడి రాజుకుంది. అయినప్పటికీ కోదాడ నియోజకవర్గం బిజెపి నేతలు వర్గ విభేధాలతో పార్టీ పురోగతికి అడ్డుపడుతున్నారని కార్యకర్తల అభిప్రాయం. రానున్న ఎన్నికల్లో బిజెపి తరపున కోదాడ నియోజకవర్గంలో పోటీ చేద్దామనుకున్న నాయకులను నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి ప్రతికూలంగా ఉంటుందనే పరిస్థితి నెలకొంది. నియోజకవర్గం నాయకుల మధ్య సమన్వయ లోపమే ఇందుకు కారణం. బిజెపి నుండి ఎవరు పోటీ చేసినా ఏదో ఒక వర్గం మనస్ఫూర్తిగా పనిచేయనట్లయితే పార్టీ విజయావకాశాలు దెబ్బతింటాయని కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారు. బిజెపిలోని వర్గపోరు అధికార, ప్రతిపక్ష నాయకులకు ఒక వరంగా మారిందనే అంశం పట్టణంలో చర్చనీయాంశమైంది. ఏది ఏమైనప్పటికీ కోదాడ నియోజకవర్గం పార్టీ పటిష్టతపై వర్గ విభేదాలపై అధిష్టానం ఏ మేరకు దృష్టిసారిస్తుందో వేచి చూడాలి.

# సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవ వాల్‌పోస్టర్‌లు ఆవిష్కరణ

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

శ్రీ సమ్మక్క దేవత ఆదిశక్తి స్వరూపిని అని, సిరిమల్లె గ్రామంలో చందా వారి వంశంలో జన్మించి వివాహం త్వరలో తన ఏకైక పుత్రిక సారక్కతో కలిసి మేడారం గ్రామంలో ఓ స్థిర నివాసం ఏర్పరుచుకున్నారని ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్‌రాజ్ అన్నారు. సోమవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో చిరుమల్ల శ్రీ సమ్మక్క సారక్క జాతర ఉత్సవ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి రెండు సంవత్సరాలకు జరిగే ఉత్సవాల యొక్క వాల్ పోస్టరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీ సమ్మక్క దేవత జాతర వివాహ మహోత్సవము, ఈ



సంవత్సరం కరకగూడెం మండలం సిరిమల్లె గ్రామంలో ఈనెల 31 నుండి ఫిబ్రవరి 4వ తేదీ వరకు జాతీయ ఆదివాసీ వేల్పుల సమ్మేళనము, ఆదివాసీ సాంస్కృతిక కళాకారుల కోలాహలంతో ఉత్సవాలు జరుగుతాయని, అలాగే ఫిబ్రవరి 2వ తారీఖున శ్రీ సమ్మక్క దేవత శ్రీ పగిడిద రాజుగార్ల వివాహ ఉత్సవాలను ప్రజలందరూ తిలకించి అమ్మవారి దీవెనలు పొందాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఓ.భీమ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవి, ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీ చందా లింగయ్య దొర, మాజీ జెడ్పి చైర్మన్ వాసం రామకృష్ణ దొర, ఉత్సవ కమిటీ కన్వీనర్ గుగ్గల రామకృష్ణ, గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షులు, కొమరం శ్రీను, వాసం అంజిబాబు, వజ్ర నగేష్, శ్రీను పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆవిర్భావ తర్వాతనే సింగరేణిలో ఉద్యోగ అవకాశాలు

**- విలేఖరుల సమావేశంలో**

**డైరెక్టర్ చంద్రశేఖర్**

*కొత్తగూడెం, జనవరి 30 - ప్రభాతవార్త:*

సింగరేణి సంస్థలో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాతనే కార్మికులకు, కార్మిక కుటుంబాలకు అనేక సంక్షేమ పథకాలు వర్తించాయని డైరెక్టర్ (పా) చంద్రశేఖర్ అన్నారు. సోమవారం ఇల్లెందు గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రం ఏర్పడిన తర్వాత కారుణ్య నియామకాల పేరుతో 14,801, వివిధ నోటిఫికేషన్ల ద్వారా 4500లకు పైగా ఉద్యోగాలను భర్తీ




చేశామన్నారు. విద్య, వైద్యం, సంక్షేమం కోసం రూ.358 కోట్లను ఖర్చు చేశామన్నారు. ఒక్కో కార్మికుడికి సగటున రూ.3.11 లక్షలను సంక్షేమం కోసం వెచ్చించామన్నారు. రానున్న ఐదేళ్లలో వంద మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తే లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నామన్నారు. డైరెక్టర్ సత్యనారాయణరావు మాట్లాడుతూ... సింగరేణి సంస్థలో వెయ్యి మెగావాట్ల సోలార్ పవర్ ఉత్పత్తే లక్ష్యంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 9 ఏరియాల్లో 219 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్లను నిర్మించి ఉత్పత్తి చేస్తున్నామని, దీనిద్వారా 540 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చేశామన్నారు. ఈ సమావేశంలో జీఎం పర్సనల్‌లు ఆనందరావు, బసవయ్య పాల్గొన్నారు.

# పట్టణంలో అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

వరకు పట్టణంలో అభివృద్ధి పనులు పరిశీలించి సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. పట్టణంలో ప్రత్యేక అభివృద్ధి నిధుల నుండి రూ. 6 కోట్ల వ్యయంతో చేపట్టిన వరద కాలువ పనులకు ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డిలు శంఖుస్థాపన చేశారు. రూ. 2 కోట్ల వ్యయంతో మహిళా ప్రాంగణం నుండి ఔట్‌డోర్ స్టేడియం వరకు, రూ. 2 కోట్లతో సాగర్ రోడ్డు నుండి గంధంవారిగూడెం కుంట వరకు, రూ. 2 కోట్లతో ఎల్ఎస్ గుట్ట నుండి బక్కతాయి కుంట వరకు చేపట్టిన వరద కాలువ నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. మర్రిగూడ బైపాస్ వద్ద నిర్మించనున్న ఫ్లైఓవర్‌పై ఆర్అండ్‌బి అధికారులతో మాట్లాడి సూచనలు చేశారు. మర్రిగూడ బైపాస్ నుండి క్లాక్ టవర్ వరకు రహదారి అభివృద్ధి పనులు పరిశీలించారు. మంత్రి జగదీష్‌రెడ్డి సహకారంతో పట్టణంలో సుమారు రూ. 1400 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. త్వరలో రూ. 216 కోట్లతో యుజిడి పనులు చేపట్టి రెండు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని, మిగతా పనులు ఏడాదిన్నరలో పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కమీషనర్ కెవి రమణాచారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గ్రే గోల్డ్ సిమెంట్ పరిశ్రమలో ప్రమాదం

**(మొదటి పేజీ తరువాయి..)**

యాజమాన్యం బాధిత కుటుంబాలను ఆదుకుంటామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. కాగా గత మూడు నెలలక్రితం ఒక కార్మికుడు పరిశ్రమలో మృతి చెందటం, సోమవారం ఇద్దరు కార్మికులు మృతి చెందటంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మట్టంపల్లి ఎస్ఐ ఇరుగు రవి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# మహిళలకు అండగా షీ టీమ్స్

**(మొదటి పేజీ తరువాయి..)**

రాష్ట్ర సాధన జరిగిన తరువాత మహిళల రక్షణకు పెద్ద పీట వేయాలన్న సంకల్పంతో, మహిళల రక్షణలో యావత్ దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రభాగంలో నిలిపాయన్నారు. రాష్ట్రానికి షీ టీమ్స్ మహిళల రక్షణలో వెన్నుముక లాంటివన్నారు. లైంగిక వేధింపులు, ఈవ్ టీజింగ్ మొదలు ప్రతి అంశంలో మహిళలకు ధైర్యాన్ని కల్పిస్తూ నిరంతరం ముందుకు సాగుతూ పనిచేస్తున్నాయని తెలిపారు. షీ టీమ్స్ రక్షణ కల్పించే విషయంలోనే కాదు మహిళలు నేరుగా పోలీస్ స్టేషన్‌కు రావాల్సిన అవసరం లేకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకుంటూ డయల్ 100 ద్వారా ఫిర్యాధు చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కెఆర్‌కె ప్రసాదరావు, ఉమెన్ సేఫ్టీ వింగ్ డిఎస్పీ శేఖర్‌రెడ్డి, సిఐ శ్రీనివాస్, షీ టీమ్ ఇంచార్జి రాజశేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ గాంధీ వర్ధంతి

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి30 :*

మణుగూరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం మహాత్మగాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో పాదయాత్ర ముగింపు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాటిబోయిన నాగేశ్వరరావు, బీరం సుధాకర్‌రెడ్డి, కొర్స ఆనంద్, పెనుగొండ సాంబశివరావు, వరలక్ష్మి, సౌజన్య, సత్యనారాయణ, రాంమూర్తి, గోవర్ధన్, రాములు, మాధవరావు, లతీప్, పాష, వేణు, శివ పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో గాంధీజి వర్ధంతి

*కొత్తగూడెం, జనవరి 30 - ప్రభాతవార్త:*

నూతనంగా ప్రారంభించిన ఐడీవోసీ కలెక్టరేట్‌లో మహాత్మాగాంధీ వర్ధంతిని నిర్వహించారు. స్వాతంత్ర్య పోరాటంలో తమ ప్రాణాలను త్యాగం చేసిన అమరవీరుల త్యాగ నిరతికి ప్రతీకగా గాంధీజి వర్ధంతిని పురస్కరించుకొని రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ అనుదీప్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ధర్నాలు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి30 :*

వచ్చే నెల 1న మండల కేంద్రాల్లో ధర్నాలు, 7న కార్మిక శాఖ మంత్రి నివాసానికి రాయభారం కార్యక్రమం జయప్రదం చేయాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అధర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుతల నర్సింహారావు కోరారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. అసెంబ్లీలో ప్రకటించిన విధంగా మోటార్ వెహికిల్స్, పెండింగ్ క్లైమ్స్ నిధులు విడుదల చేయాలన్నారు. ఇతర పెండింగ్ సమస్య పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ధర్నాలు, కార్మిక శాఖ నివాసానికి రాయభారం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## ప్రజల ఆదరాభిమానాలు చూరగొనాలి

*గుండాల ప్రభాతవార్త:*



ప్రభుత్వ ఉద్యోగులు అంకిత భావంతో విధులు నిర్వహించి ప్రజల ఆదరాభిమానాలు చూరగొనాలని, ఎంపీపీ తాండ్ర అమరావతి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో రెండో విడత నిర్వహించిన కంటి వైద్య శిబిరం ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామీణ పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ఈ వైద్య శిబిరంలో అవసరం ఉన్నవారికి కంటి అద్దాలు పంపిణీ చేయడంతో పాటు ఆపరేషన్ నిమిత్తం రోగులను గుర్తించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి.ఖలీల్ మాట్లాడుతూ.. పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అంకితభావంతో సేవ నిర్వహిస్తున్న వైద్య ఆరోగ్యశాఖ సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ శ్రీనివాస్, మార్కెట్ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్ నాయకులు గిరి కత్తుల శ్రీనివాస్‌గౌడ్, చిందం ప్రకాష్, మొగిలిపాక రవికుమార్, మల్లేశం మల్లారెడ్డి, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ అవిశ్వాసం కోరుతూ కలెక్టర్‌కు పూర్తి కౌన్సిలర్ల ఫిర్యాదు

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా హేమేంధర్ గౌడ్‌పై అవిశ్వాసం పెట్టాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్‌ను పూర్తి 11 మంది కౌన్సిలర్లు కలిసి లిఖితపూర్వకంగా దరఖాస్తు చేసుకున్నారు. కలెక్టర్ పమేలా సత్పతిని కలిసిన వారిలో వైస్ చైర్మన్ కాటంరాజు, కౌన్సిలర్లు గుండపల్లి వాణి, ముక్కెర్ల మల్లేష్, దండబోయిన అనిల్, అవుల మమత, బూడిద సురేందర్, సీస విజయలక్ష్మి, గౌలికార్ అరుణ, తాళ్ళపల్లి నాగరాజు, బబ్బూరి మౌనిక, మాలోతూ సరోజా తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాది రహిత సమాజం కోసం కృషి చేయాలి

*తుంగతుర్తి, జనవరి 30, ప్రభాతవార్త:*

కుష్టు వ్యాది రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వైద్యాధికారి డాక్టర్ నాగునాయక్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కుష్టు వ్యాది నిర్మూలనపై విద్యార్తులకు అవగాహన కల్పించారు. కుష్టువ్యాది నిర్మూలపై పక్షోత్సవాలు జనవరి 30 నుండి పిబ్రవరి 13వ తేదీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తుంగతుర్తి మెయిన్‌రోడ్డు మహాత్మాగాందీ విగ్రహం వద్ద జూనియర్ కళాశాల విద్యార్థులచే కుష్టు వ్యాదిపై అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞను నిర్వహించారు. రాగిరంగు, ఎరుపు రంగు స్పర్శలేని మచ్చలు ఉన్న వారిని ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందచేస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో తాటికొండ సీతయ్య, వాసవిక్లబ్ ఒరుగంటి సత్యనారాయణ, బండారు దయాకర్, ఈగ నాగన్న, తల్లాడ బిక్షం, సంతోస్, సురేఖ, వీణ, ప్రవంతి తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగ అవకాశాలు ఇవ్వడంలో ఈవో నిర్లక్ష్య వైఖరి వీడాలి

### -డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*




ప్రముఖ దేవస్థానంగా అభివృద్ధి చెందుతున్న యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదాద్రి దేవస్థానంలో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో దేవాలయ ఈవో మొండి వైఖరి విడాలని స్థానికంగా ఉనన యువతకి దేవాలయంపైన అవసరమైన ప్రదేశాలలో ఉద్యోగాలు ఇవ్వాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ అన్నారు. సోమవారం యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో డివైఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించి అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న యాదాద్రి దేవస్థానంలో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు లేకపోవడం దేవాలయంపైన ఉనన ఉద్యోగాలను కాంట్రాకస్ట పేరుతో అమ్మడం, ఉద్యోగాల కల్పనలో దేవాలయ ఈవో, స్థానిక శాసనసభ్యులు పక్షపాతం వహించడం దారుణమని స్థానికంగా అభివృద్ధి అవుతున్న దేవాలయంలో స్థానిక యువతకు ఉద్యోగాలు లేక ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లి ఉద్యోగాలు చేసే పరిస్థితి వస్తుందని, ఒకవైపు యాదాద్రి దేవస్థానం అభివృద్ధి అవుతున్న మరోవైపు దేవస్థాన పరిధిలో నిరుద్యోగం కూడా పెరుగుతుందని దేవాలయ అభివృద్ధి కోసం అనేకమంది భూములు త్యాగం చేశారు. ఉపాధిని కూడా త్యాగం చేశారు. అలాంటివారికి దేవ స్థానంలో ఏదైనా ఒక ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వందల మంది నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాలు లేక అభివృద్ధి చెందుతున్న యాదాద్రి దేవస్థానంలో ఉద్యోగ అవకాశం వస్తుందేమో అని ఆశతో ఎదురుచూస్తున్నారని, ఈ ఉద్యోగాల పట్ల స్థానిక శాసనసభ్యులు దేవాలయ ఈవో మొండి వైఖరి స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. వీరితోపాటు డివైఎఫ్ పట్టణ నాయకులు కొనాపురం ప్రవీణ్, గ్యాదపాక వెంకటేష్, నరసింహ, పాండు తదితరులు పాల్గొన్నారు.

## అందరికి ఆదర్శం జాతిపిత మహాత్మాగాందీ జీవితం


*రాజాపేట ప్రభాతవార్త:*



ప్రపంచ దేశాలు సైతం ఎంతో అభిమానిస్తున్న జాతిపిత మహాత్మ గాందీ వర్ధంతి సందర్భంగా రాజాపేట గాంధీ విగ్రహం వద్ద ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం యువజన విభాగం అధ్యక్షులు నంగునూరు రాజు పూలమాలలు వేయగా నమిల మహేందర్ గౌడ్ నారికేల సమర్పణ చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారతదేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేస్తూ కొనియాడారు. ఆయన ఆశ సాధనలో భాగస్వాములమవుతామని సామూహికంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆడెపు ఈశ్వరమ్మ, రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్‌గౌడ్, పెద్ది సంతోష్, డాక్టర్ సుప్రియ, బెజుగం శ్రీనివాసులు, పుల్లూరి శ్రీనివాసులు, బుడుమ సత్యనారాయణ, ఇమ్మడి నర్సింలు, ఉప్పల శ్రీనివాసులు, బెజగం చంద్రశేఖర్, పాండవుల బసవయ్య, మనోహర్, దీపక్, బాబు, మధు, చిన్నం నగేష్, సకినాల శ్రీనివాసులు, కోయ బాబు, నరసింహులు, ఆశా వర్కర్ అనిత, ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి స్వామి వారి సేవలో ఇటలీ దేశస్తులు

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహా స్వామి వారిని సోమవారం ఇటటీ దేశానికి చెందిన వైద్య బృందం దర్శించుకుని ప్రత్యే పూజల్లో పాల్గొన్నారు. దర్శించుకున్న వారిలో ఇటలీకి చెందిన డాక్టర్ లారెంజో, పిరో, కాండోలీ, వాలేంటినా, ప్రతీక్, హర్షిని దర్శనం అనంతరం ఈ సందర్భంగా వారు ఆలయ పునర్ నిర్మాణాలను, శిల్పకళా ఆకృతులను పరిశీలించి అద్భుతంగా ఉన్నాయని కితాబులిచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలయ చరిత్రలో నిలిచిపోయే విధంగా నిర్మాణాలు ఉన్నాయని అన్నారు.

## రఘునాధపురంలో జాతిపిత వర్ధంతి కార్యక్రమం

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండలం రఘునాధపురం గ్రామంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. విగ్రహానికి రాజాపేట మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి ఉప్పల సిద్ది లింగం పూల మాలవేసి నివాళులు అర్పించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు, విద్యార్థులు, బిజ్జాల రమేష్, బెజుగం ఆత్మలింగం, బిజ్జాల వెంకట్ లింగం, వెంకట్ లింగం, ఉప్పల రమేష్, చెట్లపల్లి శ్రీధర్, ఇమ్మడి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా మెరుగు శశికళ


*భూదాన్‌పోచంపల్లి ప్రభాతవార్త:*



భూదాన్ పోచంపల్లి పట్టణానికి చెందిన మెరుగు శశికళను కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలుగా నియమిస్తూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ పంపిన నియామక పత్రాన్ని సోమవారం మండల అధ్యక్షుడు పాక మల్లేశం యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశ్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ అధ్యక్షుడు మర్రి నర్సింహారెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ గునిగంటి రమేష్, సామ మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జాతిపితకు నివాళులు

*రాజాపేట ప్రభాతవార్త:*



జితిపిత మహాత్మగాంధీ వర్ధంతి పురస్కరించుకుని సోమవారం రాజాపేట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి నిశాళులు అర్పించి మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రేకులపల్లి భాస్కర్‌రెడ్డి, ఉపసర్పంచ్ బెజగం రాజేశ్వర్ గుప్తా, డాక్టర్ సుప్రియ, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, వార్డు సభ్యులు, ఎర్రగోకుల జస్వంత్, కోయ మధు, గ్రామస్తులు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి

**హాలియా, ప్రభాతవార్త జనవరి 30:**



జాతిపీత మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని అర్యవైశ్య సంఘం అధ్వర్యంలో హాలియాలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధాన సెంటర్‌లోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు వీరమళ్ల కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి కొండూరు గణేష్, కోశాధికారి పాంపాటి శ్రీనివాస్, చీదళ్ల లింగయ్య, మిట్టపల్లి వాసులు, తేలపోలు శేఖర్, సముద్రాల దామోదర్, యాద ఈదయ్య, ఊరే వేణ/, మంచుకొండ వెంకటేశ్వర్లు, కొత్తూరి రామయ్య, గౌరు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, మహేష్, సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ అధ్వర్యంలోః వాసవి క్లబ్ హాలియా గ్రేటర్ అధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యక్షులు బచ్చు సతీష్, సముద్రాల అరవింద్, నేలంటి శ్రీధర్, కొండూరు శోభన్‌బాబు, పాంపాటి శ్రీనివాస్, సముద్రాల శ్రీనివాస్, మిట్టపల్లి శ్రీనివాస్, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చల్మారెడ్డిగూడెంలోః అనుముల మండలం చల్మారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గాంధీ సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దాసా వెంకన్న, ఉపాధ్యాయులు అకురాతి అమృతయ్య, మందా సైదులురావుగౌతమ్, తుమ్మకొమ్మ రామకృష్ణ, వడ్త్యా సునీత, గార్లపాటి శ్యామలాదేవి, తీగల మల్లీఖార్జున్, సైదులురావుగౌతమ్, తుమ్మకొమ్మ రామకృష్ణ, వడ్త్యా సునీత, గార్లపాటి శ్యామలాదేవి, తీగల మల్లీఖార్జున్, కోరేపాక చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్‌సీఎం, అల్ఫా కళాశాలలోః హాలియాలోని ఎమ్ఎసీఎం డిగ్రీ, అల్ఫా జూనియర్ కళాశాలలో గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మంజులత, ప్రోగ్రాం అఫీసర్ గంపల సత్యనారాయణ , అధ్యాపకులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జెండా అవిష్కరణ



**హాలియా, ప్రభాతవార్త జనవరి 30:**

రాహుల్‌గాంధీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భారత్ జోడో యాత్ర ముగింపు సందర్భంగా అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో హాలియా ప్రధాన సెంటర్‌లోని గాంధీ విగ్రహం వద్ద మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి జెండాను అవిష్కరించారు. అదే విధంగా మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పాఊ్ట జిల్లా జనరల్ సెక్రటరీ కాకునూరి నారాయణగౌడ్, పొదిల కృష్ణ, కుందూరు రాజేందర్‌రెడ్డి, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, గౌని రాజారమేష్‌యాదవ్, నెర్మటి వెంకట్‌రెడ్డి, గౌని సుధారాణి, తక్కెళ్లపల్లి సైదులు జూపల్లి శ్రీనివాస్, మస్తాన్‌రావు, వర్కాల శ్రీనివాస్‌రెడ్డి, నామని సుధాకర్, గడ్డం రమఠణయ్య, మల్లారెడ్డి, నకిరేకంటి సైదులు, సాజిద్‌ఖాన్, ఏసురాజు, హనుమంతరావు, అనుముల అంజి, సంద్ర నాగరాజు, యాదగిరి, గార్లపాటి శేఖర్, గార్లపాటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతిపితకు ఘన నివాళులర్పించిన వాసవి వనితాక్లబ్



**నేరేడుచర్లటౌన్ జనవరి 30 ప్రభాతవార్త**

జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని నేరేడుచర్లలో వాసవి వనితాక్లబ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ప్రధాన కూడలి వద్ద మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వాసవి వనితాక్లబ్‌ల అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్, వీరవెల్లి శ్రీలత, వాసవిక్లబ్ ప్రధానకార్యదర్శి గజ్జెల కోటేశ్వరరావు, కో శాధికారి పొలిశెట్టి అశోక్, వనితాక్లబ్ ప్రధాన కార్యదర్శి పొలిశెట్టి సంధ్య, పట్టణ ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు పా ల్వాయి రమేష్, పట్టణ ఆర్యవైశ్యసంఘం మహిళ అధ్యక్షురాలు కందిబండ వాసంతి, మాజీ జోన్ చైర్మన్లు కందిబ ండ శ్రీనివాసరావు, రాచకొండ శ్రీనివాసరావు, గెల్లి మహాలక్ష్మి, మాజీ అధ్యక్షులు మురారిశెట్టి రమేష్, ఊట్కూరినటరాజ్, వాసవిక్లబ్ సభ్యులు మాశెట్టి సైదయ్య, నీలా శ్రీనివాస్, జూలూరి అశోక్, వీరవెల్లి కోటేశ్వరరావు, తడకమళ్ల పరమేశం, పాల్వాయి గోపాలకృష్ణ, నీలా రామ్మూర్తి, రాచకొండ రవి, కట్టమూడి మధు, మాశెట్టి అమరలింగం, కందిబండ హరి, శ్రీనివాస్, సిపిఐ జిల్లా కమిటి సభ్యుడు ధూళిపాల ధనుంజయనాయుడు, మాజీ గ్రంధాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ కర్రి సూరిబాబు పాల్గొన్నారు.

## శ్రీవాణి స్కూల్‌లో రన్నింగ్ పోటీలు



**నేరేడుచర్లటౌన్ జనవరి 30 ప్రభాతవార్త**

నేరేడుచర్లలోని శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా వాసవి వనితాక్లబ్‌ల ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు రన్నింగ్ పోటీలు నిర్వహించారు. బాలికల రన్నింగ్ పోటీలలో మొదటి బహుమతి ప్రావీణ్య, రెండవ బహుమతి శ్రీలక్ష్మి, బాలుర విభాగంలో సాయితేజ మొదటి బహుమతి, వర్షిత్ ద్వితీయ బహుమతి, లోకేష్ తృతీయ బహుమతులు సాధించగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కొణతం సీతారాంరెడ్డి, పిఈటి శ్రవణ్‌కుమార్, పాఠశాల సిబ్బంది సాబు, వాసవిక్లబ్ అధ్యక్షుడు కొత్తలక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి గజ్జెల కోటేశ్వరరావు, కోశాధికారి పొలిశెట్టి అశోక్, వనితాక్లబ్ అధ్యక్షురాలు వీరవెల్లి శ్రీలత, ప్రధాన కార్యదర్శి పొలిశెట్టి సంధ్య, పట్టణ ఆర్యవైశ్యసంఘం అధ్యక్షుడు పాల్వాయి రమేష్, పట్టణ ఆర్యవైశ్య సంఘం మహిళ అధ్యక్షురాలు కందిబండ వాసంతి, మాజీ జోన్ చైర మ్మన్లు కందిబండ శ్రీనివాసరావు, రాచకొండ శ్రీనివాసరావు, గెల్లి మహాలక్ష్మి, మాజీ అధ్యక్షులు ఊటూ క్రి నటరాజ్, మురారిశెట్టి రమేష్, మాజీ కార్యదర్శి పాల్వాయి గోపాలకృష్ణ, ఉపాధ్యక్షులు తడకమళ్ల పరమేశం, నీలా శ్రీనివాస్, వాసవిక్లబ్ సభ్యులు మాశెట్టి సైదయ్య, జూలూరి అశోక్, వీరవెల్లి కోట్వేరరావు, నీలా రామూ ర్మ్తి, రాచకొండ రవి, కట్టమూడి మధు, మాశెట్టి అమరలింగం, కందిబండ హరిప్రసాద్, నోముల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 30 ప్రభాతవార్త**

మండలంలోని సీతారాంపురం గ్రామంలో సర్పంచ్ అద్దంకి సైదేశ్వరరావు, ఎంపిటిసి వల్లభనేని విజయలక్ష్మి చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్దిదారులు చిలక కిరణ్, మంగళపల్లి మహేష్, చిలక ఉమలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు కడియాల రమేష్, గ్రామపెద్దలు వెంకటేశ్వరరావు, కృష్ణారావు, వెంగళరావు, సీతారామయ్య, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక ప్రార్ధనలు







**తిరుమలగిరి జనవరి 30 ప్రభాతవార్త**

అఖిల భారత కాంగ్రెస్‌పార్టీ మాజీ అధ్యక్షులు, భావి తరాలకు కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ కాలినడక కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు 135 రోజులు 4,084 కిలోమీటర్ల పాదయాత్ర విజయవంతమైన సందర్భంగా రాహుల్ గాంధీ ఉన్నత పదవులు పొందాలని కోరుతూ సోమవారం మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో దేవాలయాలు, చర్చిలు, మసీదులలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర యంలో పూజలు, ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్ మాట్లాడుతూ రాహుల్‌గాంధీ నిర్వహించిన జోడో యాత్ర విజయవంత ంగా పూర్తయిందన్నారు.

తఈ కార్య క్రమంలో ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గంట అమరేందర్‌రెడ్డి, వంగాల దానయ్య, మండల మైనార్టీసెల్ చైర్మన్ ఎండి.హాఫీజ్, గుండెపు రి ఎంపిటిసి జమీలాల్, కౌన్సిలర్ భాస్కర్, మండల ఎస్టీసెల్ చైర్మన్ గుగులోతు రాజు, మండల కాంగ్రెస్ నాయ కులు రామోజీ, పేరాల వీరేశ్, డి.యాదగిరి, రాములు, బండెల రవి, కృష్ణ, సుధాకర్, రాజేష్, తరుణ్, చందు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మేళ్ళచెరువు జాతరకు భారీ ఏర్పాట్లు



**మేళ్ళచెరువు జనవరి 30 ప్రభాతవార్త**

స్థానిక గ్రామపంచాయితీ ఆవరణలో సోమవారం జరిగిన గ్రామసభలో సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి మాట్లాడుతూ మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సహకారంతో మేళ్ళచెరువు మహాశివరాత్రి తిరునాళ్ల జాతరకు భారీ లైటింగ్‌లతో భారీ ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. మంత్రి, ఎమె ్మల్యే సహకారంతో ఉమ్మడి రాష్ట్రస్థాయి ఎద్దుల పందేలకు గెలుపొందిన ఎద్దుల యజమానులకు బహుమతులుగా రెండు ట్రాక్టర్లు, రెండు బుల్లెట్లు, భారీస్థాయిలో నగదు బహుమతులు అందజేస్తామన్నారు. జగదీష్‌రెడ్డి, శానంపూడి సహకారంతో జాతరకు, ఆలయ అ భివృద్ధి కి రూ.50లక్షల నిధులు మంజూరు చేశారని, ఆలయ సమీపానగల ఎన్ఎస్‌పీ కాలువపై భారీస్థాయిలో డబల్ బ్రిడ్జి నిర్మాణం చేయించారని, ఎద్దుల పందేలకు కోటి రూపాయల నిధులతో ఇండోర్ స్టేడియం నిర్మించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. మహాశివరా త్రి జాతర భారీ లైటింగ్‌లతో 10 ప్రభలతో రాష్ట్రస్థాయి ఆటల పోటీలతో జాతర గొప్పగా ఉంటుందని,ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. లక్షలాదిమంది పాల్గొనే తిరునాళ్ల జాతరకు మేళ్లచెరువు గ్రామంలో అనేక సౌకర్యాలు, అనేక అభివృద్ధి కార ్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సభలో పెద్ద సంఖ్యలో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వసిబ్బంది, గ్రామప్రజలు, జాతర కమిటిల సభ్యులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## స్వయంభు శివలింగానికి ఘనంగా రుద్రాభిషేకములు



**మేళ్ళచెరువు జనవరి 30 ప్రభాతవార్త**

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం సందర్భంగా స్వయంభు శివలింగమునకు మహాన్యాసపూర్వక రుద్రాభిషేకములు, పంచామృతాభిషేకములు, సప్తహారతులు,అన్నప్ర సాద వితరణ, గుడిసేవలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార ్యనిర్వహణ అధికారి గుజ్జుల కొడారెడ్డి, కొంకపాక వెంకటేశ్వరశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర ్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెలనర్సింహా రెడ్డి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పల్లెల సమగ్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్సీ కోటిరెడ్డి

త్రిపురారం, జనవరి 30 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో పల్లెల సమగ్రాభివృద్ధి కృషి చేస్తుందని, వాటి అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి అన్నారు. మండలంలోని బెజ్జికల్‌లో సోమవారం రూ.10లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను స్థానిక సర్పంచ్ గజ్జల కోటిరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల్లోని మౌళిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తుందని, అందులో భాగంగానే ముఖ్యమంత్రి కెసిఅర్ వివిధ పథకాల కింద ప్రతి నెల గ్రామపంచాయతీలకు నేరుగా నిధులు అందజేస్తుందన్నారు. ఈ




కార్యక్రమంలో సాగర్(తిర్మలగిరి) ఎంపిపి అంగోతు భగవాన్‌నాయక్, అర్ఎస్ఎస్ మండల సమన్వయకర్త అనంతరెడ్డి, మాజీ సర్పంచులు ఇంజం రాంరెడ్డి, ఇడల్ల జానకిరాములు, పాక్స్ వైస్‌చైర్మన్ ఇంజం నారాయణమ్మ, నాయకులు మార్తి భరత్‌రెడ్డి, ప్రసాద్, మెరుగు నాగేందర్, మహిళా నాయకురాలు బారెడ్డి కవిత, ఎలేష్, శ్యామ్‌సుందర్‌రెడ్డి, నాగరాజు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌లో చేరిక:

మండలంలోని బెజ్జికల్ గ్రామానికి చెందిన ఇంచార్జ్ సర్పంచ్ గజ్జల కోటిరెడ్డితో పాటు పలువార్డు సభ్యులు సోమవారం ఎమ్మెల్సీ కోటిరెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలోచేరారు. ఈ సందర్భంగా అయనకు పార్టీ కండువాకప్పి సాదరంగా అహ్వానించారు. అనంతరం అయన మాట్లాడుతూ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని, అభివృద్ది పనుల్లో తన వంతు సహకారం ఉంటుందన్నారు.

## హాథ్ సే హాథ్ జోడో అభియాన్ కార్యక్రమం



చండూరు, జనవరి 30 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ముగింపు సందర్భంగా సోమవారం ఎఐసిసి ఆదేశాల మేరకు సోమవారం హాథ్ సే హాథ్ జోడో అభియాన్ కార్యక్రమాన్ని ఎఐసిసి సభ్యులు, మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పాల్వాయి స్రవంతిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్రవంతిరెడ్డి మాట్లాడుతూ దేశంలోని ప్రజలందరినీ ఐక్యం చేసేందుకు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర దేశ ప్రజలందరి ఆశీర్వాదంతో నేడు విజయవంతంగా పూర్తి కావడం సంతోషకరంగా ఉందన్నారు. నేడు దేశంలో రాష్ట్రంలో పాలిస్తున్న పాలకులు మతపరమైన దాడులు, ఘర్షణలు విద్వేషాలతో ప్రజలను రెచ్చగొడుతూ ప్రజలందరినీ విడదీస్తున్నారని ఆరోపించారు. ఇటువంటి పార్టీలకు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## వరద కాలువల నిర్మాణాలకు శంకుస్థాపన



నల్లగొండ టౌన్, జనవరి 30 ప్రభాతవార్త

ఎస్‌డిఎఫ్ నిధులు రూ. 6 కోట్లతో పట్టణంలోని 5వ వార్డులో మహిళా ప్రాంగణం వద్ద నుండి 25వ వార్డు సాగర్ క్రాస్‌రోడ్డు వద్ద నుండి 32వ వార్డు రాక్‌హిల్స్ కాలనీ నుండి నిర్మించనున్న వరద కాలువల నిర్మాణాలకు ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డిలు సోమవారం శంఖుస్థాపన చేశారు. పనులు వెంటనే చేపట్టి నాణ్యతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కమీషనర్ కెవి రమణాచారి, ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, ఖయ్యుమ్‌బేగ్, ఊటుకూరు వెంకట్‌రెడ్డి, పున్నా గణేష్, వట్టిపల్లి శ్రీనివాస్, ప్రదీప్‌నాయక్, గోగుల శ్రీనివాస్, బోయినపల్లి శ్రీనివాస్, మహ్మద్ ఇబ్రహీం, గున్‌రెడ్డి యుగంధర్‌రెడ్డి, భోనగిరి దేవేందర్, సంధినేని జనార్ధన్‌రావు, రావుల శ్రీనివాస్‌రెడ్డి, తలారి యాదగిరి, మిర్యాల స్వామి, కిరణ్‌రెడ్డి, గంజి రాజేందర్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## పోలీస్ గ్రీవెన్స్‌డేతో బాధితులకు భరోసా

నల్లగొండ టౌన్, జనవరి 30 ప్రభాతవార్త

ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించే గ్రీవెన్స్‌డేలో భాగంగా జిల్లా నలుమూలల నుండి భాదితుల ఫిర్యాధులు పరిశీలించి దర్యాప్తు నిమిత్తం సంబంధిత అధికారులతో మాట్లాడి భాదితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని జిల్లా ఎస్పీ కె. అపూర్వరావు ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాధుదారుల సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి భాదితులకు న్యాయం జరిగే విధంగా చేయాలని, అప్పుడే ప్రజల్లో పోలీస్ వ్యవస్థ మీద నమ్మకం కలుగుతుందన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల క్యాలెండర్ అవిష్కరణ

**హాలియా, ప్రభాతవార్త జనవరి 30:** జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం టీపీఎస్‌వి అధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను హాలియాలో ఎమ్మెల్యే నోముల భగత్, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డిలు సోమవారం అవిష్కరించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ జువ్వాజి వెంకటేశ్వర్లు, తిరుమలగిరి మండల ఎంపీపీ అంగోతు భగవాన్‌నాయక్, కూరాకుల వెంకటేశ్వర్లు, ఎన్నమల్ల సత్యం, పోషం శ్రీనివాస్‌గౌడ్, సురభి రాంబాబు, జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షులు నిరంజన్, సంఘం సభ్యులు డాకునాయక్, రాజు, రియాజ్, ఉపేందర్, రమేష్, రమణమ్మ, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## చీకటిమామిడి ఉపసర్పంచ్‌గా శ్రీనివాస్



మునుగోడు, జనవరి 30 ప్రభాతవార్త

మండలంలోని చీకటిమామిడి గ్రామ నూతన ఉపసర్పంచ్‌గా ఏరుకొండ శ్రీనివాస్ ఎన్నికైనట్లు ఎంపీడీవో జానయ్య తెలిపారు. సోమవారం గ్రామపంచాయితీ కార్యాలయంలో జరిగిన ఉప ఎన్నిక కార్యక్రమంలో 8వ వార్డు సభ్యురాలు జీడిమడ్ల అనిత ఉపసర్పంచ్‌గా ఏరుకొండ శ్రీనివాస్ పేరు ప్రతిపాదించగా మిగతా వార్డు సభ్యులు బలపరచి ఆమోదం తెలిపినట్లు ఆయన తెలిపారు. దీంతో ఆరుగురు వార్డు సభ్యుల ఏకగ్రీవ ఆమోదంతో ఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సుమలత, కార్యదర్శి చల్ల లింగస్వామి, ఫీల్డ్ అసిస్టెంట్ గండు లక్ష్మయ్య, వార్డు సభ్యులు పల్లె ఉమారాణి, ఎస్‌కె సల్మా, జీడిమడ్ల నర్సింహ, కొమ్మినేని మంజుల తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ఉపసర్పంచ్ ఏరుకొండ శ్రీనివాస్‌ను ఎంపిపి కర్నాటి స్వామియాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈద శరత్‌బాబు, అనంత బక్కరాములు, ఎంపల్ల సైదులు, అనంత లింగయ్య, పగిళ్ల చంద్రయ్య, జీడిమడ్ల జలంధర్, ఏరుకొండ నాగరాజు, సింగం సైదులు, శివరాజు, స్వామి, మారగోని రాజు తదితరులు పాల్గొన్నారు.

## అసరా ఫించన్‌ను ఇబ్రహీంపేట పోస్టాఫీసులో తీసుకోవాలి

### మున్సిపాలిటీ కమీషనర్

హాలియా, ప్రభాతవార్త జనవరి 30:



హాలియా మున్సిపాలిటీ పరిధిలోని కొంత మంది అసరా ఫించన్‌దారులకు దేవరకొండ మున్సిపాలిటీకి అలాట్ అయినవని అవి ఈమాసము నుంచి ఇబ్రహీంపేట పోస్టాఫీస్ నందు ఫించన్ తీసుకోవాలని హాలియా మున్సిపాలిటీ కమీషనర్ కందిమళ్ల వీరారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. హాలియా మున్సిపాలిటీకి చెందిన వారు దేవరకొండలో తీసుకునే అసరా ఫించన్‌ను ఇబ్రహీంపేట పోస్టాఫీసు వద్ద తీసుకోవాలని పేర్కొన్నారు.

## మల్లిఖార్జున్‌కు ఘన సన్మానం

త్రిపురారం, జనవరి 30 ప్రభాతవార్త

నల్లగొండ పార్లమెంట్ ఐటి, సోషల్‌మీడియా బిజెపి కన్వీనర్‌గా నియమితులైన మండలకేంద్రానికి చెందిన కటికం మల్లిఖార్జున్‌ను సోమవారం పార్టీ మండల అధ్యక్షులు నర్సింగ్ యాదగిరి అధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బిజెవైఎం జిల్లా అధ్యక్షునిగా, పార్టీ జిల్లా కన్వీనర్‌గా పనిచేసిన మల్లిఖార్జున్‌ను పార్టీ గుర్తించి సోషల్‌మీడియా జిల్లా కన్వీనర్‌గా నియమించినట్లు అయన తెలిపారు. అనంతరం పార్టీ శ్రేణులు పూలమాలలు, శాలువాలతో అయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిసిమోర్చ జిల్లా అధ్యక్షులు కొండా భవాని ప్రసాద్, సీనియర్ నాయకులు జొన్నలగడ్డ శ్రీనివాస్‌రెడ్డి, కిలారు సైదులుయాదవ్, పార్టీ ప్రధానకార్యదర్శి మేదరి సైదులు, మహిళా మోర్చ జిల్లా కార్యదర్శి సింగం జ్యోతి, జిల్లా నాయకులు నర్సింహ్మ, రమేష్‌నాయక్, లోకేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బీమా అమలు పట్ల హర్షం

త్రిపురారం, జనవరి 30 ప్రభాతవార్త

గ్రామపంచాయతీల్లో మల్టీపర్పస్ వర్కర్లుగా పనిచేస్తున్న అర్హులైన వారందరికి ప్రమాదభీమా వర్తింప చేసేందుకు జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి సర్క్యులర్ జారీ చేయడం పట్ల జిల్లా గ్రామపంచాయతీ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పోలే సాంబయ్య హర్షం వ్యక్తం చేశారు. సోమవారం స్థానికంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ లక్ష్మినారాయణతో కలిసి అయన మాట్లాడుతూ గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్లకు ప్రమాదభీమా వర్తింప చేసేందుకు గ్రామపంచాయతీలు తీర్మాణాలు చేసి పంచాయతీల్లోని ఏ నిధుల నుండైనా భీమా ప్రీమియం వచ్చేనెల 15లోగా చెల్లించడంతో పాటు వాటిని ప్రీమియం ప్రతి ఏడాది క్రమం తప్పకుండా రెన్యూవల్ చేయాలన్నారు. వారి వెంట పి.వినోద్‌కుమార్, ఇరిగి ఎలేష్‌లున్నారు.

## పేరెంట్స్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షుడిగా నల్ల



చండూరు, జనవరి 30 ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల పేరెంట్స్ అసోసియేషన్ కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా నల్ల సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా గుంటికాడి మంజుల, ప్రధాన కార్యదర్శి కర్నాటి చంద్రశేఖర్, కోశాధికారిగా బొమ్మల శంకరయ్య, సలహాదారులుగా జీడిమెట్ల రవీందర్ నియామకమయ్యారు. అసోసియేషన్



కమిటీ నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## ఉపసర్పంచ్‌గా శంకరయ్య ఎన్నిక

నిడమనూరు, జనవరి 30 ప్రభాతవార్త

గుంటికగూడెం గ్రామ ఉపసర్పంచ్‌గా 4వ వార్డు సభ్యులు గుడిసె శంకరయ్య ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి, ఎంపీడీవో ప్రమోద్‌కుమార్ తెలిపారు. గ్రామ ఉపసర్పంచ్ పదవి ఆకస్మిక ఖాళీగా ఏర్పడిన ఎన్నికకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరక సోమవారం గ్రామపంచాయితీ కార్యాలయంలో ఉపసర్పంచ్ ఎన్నికను నిర్వహించారు. ఆరుగురు వార్డు సభ్యులు గుడిసె శంకరయ్యను ఉప సర్పంచ్‌గా ఎన్నుకునేందుకు అంగీకారం తెలిపారు. దీంతో ఎన్నికలో 4వ వార్డు సభ్యులు గుడిసె శంకరయ్య ఉపసర్పంచ్‌గా ఎన్నికైనట్లు అధికారులు తెలుపుతూ ఎన్నిక దృవీకరణ పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో రామలింగయ్య, సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణ, కార్యదర్శి సరిత, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను గడప గడపకు తీసుకెళ్తాం

మునుగోడు, జనవరి 30 ప్రభాతవార్త

హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమంలో మండల కేంద్రంలో జాతీయ జెండా ఎగురవేసి మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమంలో పాల్గొని రాహుల్‌గాంధీ సందేశాన్ని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గడప గడపకు తీసుకెళ్లాలన్నారు. రాబోయే రెండు నెలల పాటు కార్యక్రమంలో నాయకులంతా చురుగ్గా పాల్గొనాలని నాయకులు, కార్యకర్తలను, అభిమానులను కోరారు. ఈ కార్యక్రమంలో చలమల యువసన

## కార్పోరేట్లకు కొమ్ముకాస్తున్న కేంద్ర ప్రభుత్వం



*మిర్యాలగూడ క్రైం, జనవరి 30 ప్రభాతవార్త*

కమీషన్లకు కక్కుర్తిపడి కార్పోరేట్లకు లాభం చేకూర్చేందుకు సిపిఎస్ ఉద్యోగులు దాచుకున్న సొమ్మును షేర్‌మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టి కేంద్రప్రభుత్వం వారికి కొమ్ముకాస్తుందని సిపిఎస్ ఉద్యోగుల జిల్లా ప్రధానకార్యదర్శి బొమ్మనబోయిన శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. సోమవారం అయన మాట్లాడుతూ అదాని అప్పు సిపిఎస్ ఉద్యోగుల పాలిట ముప్పుగా మారిందని, అదాని గ్రూపుకు చెందిన కంపెనీలో ల్లో ఎల్ఐసి-77వేల కోట్లు, ఎస్‌బిఐ-80వేల కోట్లు పెట్టుబడులు పెట్టి అ కంపెనీల షేర్లు పతనం కావడంతో దేశంలోని 84లక్షల మంది సిపిఎస్ ఉద్యోగుల సొమ్ము అవిరైందన్నారు. ప్రభుత్వం సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునఃరుద్ధరించి ప్రభుత్వ ఉద్యోగులకు భరోసా కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణరావు, ప్రేమానందం, పిచ్చయ్య, జానకయ్య, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ద్విచక్రవాహనాల వేలం: సిఐ

*మిర్యాలగూడ క్రైం, జనవరి 30 ప్రభాతవార్త*

మిర్యాలగూడ ప్రొహిబిషన్ ఎక్సైజ్‌శాఖ పరిధిలో వివిధ కేసుల్లో జప్తు చేసిన ద్విచక్రవాహనాలను ఈనెల 31న స్థానిక ఎన్ఎస్‌పి క్యాంపులోని ఎక్సైజ్ స్టేషన్‌లో ఉదయం 11గంటలకు బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు మిర్యాలగూడ ఎక్సైజ్ సిఐ నజీర్‌పాషా తెలిపారు. సోమవారం అయన మాట్లాడుతూ జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి అదేశాల మేరకు స్టేషన్ పరిధిలోని 4 కేసుల్లో జప్తు చేసిన ద్విచక్రవాహనాల వేలంలో పాల్గొనే వారు ఉదయం 11గంటలకు వేలం పాటకు హాజరుకు కావాలన్నారు.

## డాక్టర్ రాజేష్‌కు వైద్య సేవారత్న అవార్డు




*మిర్యాలగూడ రూరల్, జనవరి 30 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ ఎస్.రాజేష్‌కుమార్‌కు వైద్య సేవారత్న అవార్డును ప్రధానం చేశారు. సోమవారం అయన స్థానికంగా విలేకర్లతో మాట్లాడుతూ ఈనెల 29న సికింద్రాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్, ఎలడ్రెక్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సంయుక్త అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి జి.చంద్రయ్య, రిటైర్డ్ డిజిపి(జైళ్లశాఖ) గోపినాధ్‌రెడ్డిలు తనకు అవార్డు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజానికి చేసిన సేవలకు గుర్తింపుగా అవార్డు లభించిందని, అవార్డుతో తన బాధ్యత మరింత పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఈసిఐఎఫ్ వ్యవస్థాపకులు మందడి కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ డాక్టర్ అవులప్ప, చైర్‌పర్సన్ సూర్యనారాయణ, టిపిడబ్ల్యు అధ్యక్షులు డాక్టర్ చిట్టిబాబు, వైద్యులు డాక్టర్ కిశోర్‌కుమార్, ఇందుమాధవి తదితరులు పాల్గొన్నారు.



## బలహీనవర్గాలకే రాజ్యాధికారం: మాజీ ఎమ్మెల్యే శ్రీనివాస్

*మిర్యాలగూడ అర్బన్, జనవరి 30 ప్రభాతవార్త*

ఫీజు బకాయిలు ప్రభుత్వ తక్షణమే చెల్లించాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్ అన్నారు. సోమవారం పట్టణంలోని విజేతకళాశాలలో విద్యార్థులనుద్దేశించి అయన మాట్లాడుతూ ఫీజు

## హమాలీ చార్జీలు పెంచాలి: లింగయ్యయాదవ్

*మిర్యాలగూడ రూరల్, జనవరి 30 ప్రభాతవార్త*



ఐఎన్‌టియుసి అధ్వర్యంలో పనిచేస్తున్న హమాలీ యూనియన్ అధ్వర్యంలో హమాలీ రేట్లను పెంచాలని సోమవారం మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్‌కు వినతిపత్రాన్ని సంఘం అధ్యక్ష,కార్యదర్శులు కంచుగంట్ల లింగయ్యయాదవ్, బంటు రామచంద్రులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 30 వరకు గతంలో చేసుకున్న హమాలీ రేట్ల ఒప్పందం ముగుస్తున్నందున వెంటనే మిల్లర్స్ అసోసియేషన్ చొరవ తీసుకొని హమాలీ రేట్లను పెంచాలన్నారు.

## ఘనంగా గాంధీకి నివాళులు

*మిర్యాలగూడ క్రైం, జనవరి 30 ప్రభాతవార్త*



మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా సోమవారం మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఘన నివాళులు అర్పించారు. సాగర్‌రోడ్డుపై ఉన్న మహాత్ముని విగ్రహానికి డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్‌అర్), చిరుమర్తి కృష్ణయ్య, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, పగిడి రామలింగయ్యయాదవ్, పొదిల శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్, తలకొప్పుల సైదులుమాదిగ, ఐఎన్‌టియుసి టౌన్ ప్రెసిడెంట్ చాంద్‌పాషా, సలీం, మెరుగు శ్రీనివాస్, ఇమ్రాన్, బసవయ్యగౌడ్, కాంతారెడ్డి, పోలగాని వెంకటేష్, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర నాయకులు హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చెస్ పోటీలో మిర్యాలగూడ విద్యార్థుల ప్రతిభ




*మిర్యాలగూడ క్రైం, జనవరి 30 ప్రభాతవార్త*

మీలా సత్యనారాయణ జ్ఞాపకార్థం సూర్యాపేట జిల్లాలో నిర్వహించిన ఉమ్మడి చెస్ పోటీలో ప్రతిభచాటిన మిర్యాలగూడ విద్యార్థులను సోమవారం లయన్స్‌క్లబ్ రీజియన్ అధ్యక్షులు మాశెట్టి శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారు. అండర్-15 చాంపియన్‌షీప్‌లో ఓవర్ అల్ చాంపియన్‌గా అభి, అండర్-13 బెస్ట్ ప్లేయర్‌గా పృధ్వీసాయి, అండర్-11 బెస్ట్‌ప్లేయర్‌గా సాయి ప్రణీత్, అండర్-9 ఫస్ట్‌ప్లేస్‌లో చిద్విలాసిని, దీక్షిత ఫస్ట్ ప్లేస్, శ్రీవాత్సవ థర్డ్ ప్లేస్‌లో నిలిచి పలు బహుమతులు గెలుచుకున్నారు. భవిష్యత్‌లో మరింత రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో కోల సైదులుముదిరాజ్, ఉపాధ్యాయురాలు గీతా తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌డిఎఫ్ నిధులు



## కేటాయించాలని ఎమ్మెల్సీకి వినతి

*మిర్యాలగూడ రూరల్, జనవరి 30 ప్రభాతవార్త*

ఎంపిటిసి సభ్యులకు అభివృద్ధి నిధులు కేటాయించడంతో పాటు వారి సంక్షేమం కోసం శాసనసభలో ఎమ్మెల్సీలు మాట్లాడాలని ఎంపిటిసిల ఫోరం జిల్లా కార్యదర్శి బెజ్జం సాయి అన్నారు. సోమవారం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు.

## ఘనంగా గాంధీజీ వర్ధంతి



*తిరుమలగిరి జనవరి 30 ప్రభాతవార్త*

తిరుమలగిరి మున్సిపాల్టీ కార్యాలయంలో గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ పోతరాజు రజిని రాజశేఖర్ గాంధీ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. సత్యాగ్రహమే ఆయుధంగా అహింసామార్గంలో పోరాడి, కొట్లాడి భారతీయులకు స్వేచ్ఛ,స్వాతంత్ర్యాలు అందించిన జాతిపిత మహాత్మా గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్ ఖదీర్, మున్సిపాల్టీ వార్డు ఆఫీసర్లు శ్రీను, అర్వపల్లి, శోభారాణి, బిల్ కలెక్టర్ రాములు, యాదగిరి, మహేష్, సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పోలీసులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపిడివో కార్యాలయంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తహసిల్దార్ కార్యాలయంలో సిబ్బంది గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కస్తూరిబా గాంధీ పాఠశాలలో కుష్టురహిత సమాజం కోసం పాటుపడిన గాంధీజీ వర్ధంతి సందర్భంగా కస్తూరిబా పాఠశాలలో విద్యార్థుల చేత ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లెల వందన మాట్లాడుతూ శరీరంపై స్పర్శ లేని మచ్చలు, రాగి రంగులో మచ్చలు ఏమైనా ఉంటే వెంటనే మీ దగ్గరలోఉన్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పరీక్షలు చేయించుకొని నిర్ధారణ అయితే కుష్టు వ్యాధి పూర్తిగా నయం కావడానికి మందులు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో బిచ్చునాయక్, ప్రిన్సిపాల్ సుస్మిత, శ్రీలత, ఉపాధ్యాయులు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుష్టురహిత సమాజం కోసం ప్రతిజ్ఞ

*తిరుమలగిరి జనవరి 30 ప్రభాతవార్త*

తిరుమగిరి మండలంలోని తొండ గ్రామపంచాయితీలో కుష్ఠురహిత సమాజం కోసం పాటుపడిన మహాత్మాగాంధీవర్ధంతి సందర్భంగా సోమవారం గ్రామపంచాయితీ పెద్దలు, ప్రజలు గ్రామపంచాయితీ ఆవరణలో ప్రతిజ్ఞలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శాతవాహనరావు, కార్యదర్శి యాకూబ్‌రెడ్డి, ఎంఎల్‌హెచ్‌డి డా.సమతారాణి, హెల్త్ సూపర్‌వైజర్ రామచంద్రు, స్వరూపకుమారి, ఏఎన్ఎం లలిత, మాధవి, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కందులు, వేరుశెనగలకు మద్దతు ధరకు మించిన ధర

*తిరుమలగిరి జనవరి 30 ప్రభాతవార్త*

తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్‌లో కందులకు ప్రభుత్వ మద్దతుధర రూ.6,600 ఉండగా సోమవారం మార్కెట్‌కు కందులు భారీగా రావడంతో మద్దతు ధర కన్నా ఎక్కువగా ధర రావడంతో రైతులు ఆనందం వెలిబుచ్చారు. ప్రభుత్వ మద్దతు ధర మార్కెట్‌లో సోమవారం రూ.6,969లు ధర రావడంతో మద్దతుధర కన్నా ఎక్కవ ధర వచ్చినందుకు రైతులు ఆనందంగా ఉన్నారు. గతంలో ప్రభుత్వం వారికి అమ్మితే ధర తక్కువగా వచ్చేదని, ఈనాడు మార్కెట్‌లో అమ్ముకోవడం వలన మద్దతు ధర కన్న ఎక్కువగా వచ్చినందుకు ఆనందంగా ఉందని రైతు ఏనుగు రమేష్ అన్నారు. వేరుశెనగకు ప్రభుత్వ మద్దతు ధర రూ.5,850లు ఉంటే సోమవారం వేరుశెనగకు రూ. 8,639లు వచ్చిందని, గతంలో ప్రభుత్వం వారు కొనుగోలు చేస్తే రూ.5,850లు వచ్చేదని, సొమవారం మార్కెట్‌లో అమ్ముకోగా మద్దతుధర కన్నా ఎక్కవ రావడంతో రైతు లక్ష్మి మార్కెట్‌లో అమ్మడం వలన ఎక్కువ ధర వచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో కందుల కొనుగోలుకేంద్రాలు లేనట్టేనని ఇలామార్కెట్‌లో అమ్ముకోవడం వలన మద్దతు ధర కంటే ఎక్కువగా వస్తుందని, అమ్మకోవడం సులువుగా ఉందని పలువురు రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

## మాలీపురంలో బొడ్రాయి ఉత్సవాలు

*తిరుమలగిరి జనవరి 30 ప్రభాతవార్త*

తిరుమలగిరి మున్సిపాల్టీపరిధిలోని మాలీపురం గ్రామంలో ద్వితీయ బొడ్రాయి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గ్రామస్థులు సోమవారం బొడ్రాయికి జలాభిషేకం నిర్వహించారు. అంతకుముందు వేణుగోపాలస్వామి

# వైభవంగా శ్రీ లింగమంతుల స్వామి విగ్రహ ప్రతిష్ట

**కోదాడ రూరల్, జనవరి 30 (ప్రభాతవార్త)**

పట్టణంలోని అనంతగిరి రోడ్డులో గల గుట్టపై నూతనంగా నిర్మించిన లింగమంతుల స్వామి దేవాలయంలో సోమవారం స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య విగ్రహ ప్రతిష్టాపన, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మొదటి రోజు విగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయం మొత్తం ఆధ్యాత్మికత ఉట్టిపడేలా అద్భుతంగా ఉందని పేర్కొన్నారు. విగ్రహ ప్రతిష్టాపన, జాతరకు విచ్చేసే భక్తులకు వసతులలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు సమన్వయంతో పనిచేసి ఈ దైవకార్యాన్ని విజయవంతం చేయాలన్నారు. వేలాదిగా తరలివచ్చే భక్తుల వాహనాల కోసం కావాల్సినంత పార్కింగ్ వసతి కల్పించినట్లు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తెలిపారు. కోదాడ నుండి దేవాలయం వరకు రవాణా సదుపాయం ఏర్పాటు చేశామన్నారు. విగ్రహ



ప్రతిష్టాపన గొప్పగా ఉండేలా లైట్లు, మొక్కలు, వసతులతో సుందరీకరణ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు, యాదవ సంఘం కుల పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ జోడో యాత్ర విజయవంతం పట్ల కాంగ్రెస్ శ్రేణుల హర్షం

**కోదాడ టౌన్, జనవరి 30 (ప్రభాతవార్త)**

కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర విజయవంతం కావడం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ పట్టణంలోని రామాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు మాట్లాడుతూ దేశంలోని ప్రజలందరినీ ఐక్యం చేసేందుకు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర దేశ ప్రజలందరి ఆశీర్వాదంతో నేడు విజయవంతంగా పూర్తి కావడం సంతోషకరంగా ఉందన్నారు. నేడు దేశంలో రాష్ట్రంలో పాలిస్తున్న



పాలకులు మతపరమైన దాడులు, ఘర్షణలు విద్వేషాలతో ప్రజలను రెచ్చగొడుతూ ప్రజలందరినీ విడదీస్తున్నారని ఆరోపించారు. ఇటువంటి పార్టీలకు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అనంతరం పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు షాబుద్దీన్, కోటిరెడ్డి, గంధం యాదగిరి, కర్రి సుబ్బారావు, చింతలపాటి శ్రీనివాసరావు, శ్రీనివాస్‌రెడ్డి, గరిణె శ్రీధర్, బాల్‌రెడ్డి, బాగ్దాద్, కాంపాటి శ్రీను, బాజాన్, పిడతల శ్రీను, సైదిబాబు, మాతంగి బసవయ్య, ఖాసిం, గులాం ఎస్దాని, బాబా, శోభన్, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జూలకంటి పులీందర్‌రెడ్డి ఆశయాలు సాధిస్తాం

**మునగాల, జనవరి 30 (ప్రభాతవార్త)**



మాజీ సర్పంచ్, యువజన సంఘం డివిజన్ నాయకులు జూలకంటి పులీందర్‌రెడ్డి 10వ వర్ధంతిని సోమవారం మండల పరిధిలోని నర్సింహుల గూడెంలో సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పులీందర్‌రెడ్డి స్మారక స్థూపం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పులీందర్‌రెడ్డి గ్రామంలో పేద ప్రజల కోసం పనిచేస్తున్న క్రమంలో గ్రామ ప్రజలు ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో పులీందర్‌రెడ్డిని గెలిపించాలన్నారు. పులీందర్‌రెడ్డి గెలిచిన తరువాత గ్రామాభివృద్ధి కోసం కృషి చేస్తుండగా కాంగ్రెస్ గుండాలు దారి కాచి దారుణంగా హత్య చేశారన్నారు. అమరుల ఆశయాలు సాధించాలని, పార్టీ అభివృద్ధికి కార్య కర్తలంతా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జూలకంటి విజయలక్ష్మి, రాపోలు సూర్యనారాయణ, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్‌లో చేరికలు

**అనంతగిరి, జనవరి 30 (ప్రభాతవార్త)**



మండల పరిధిలోని పాలవరం తండాకు చెందిన 12 కుటుంబాలు సోమవారం కోదాడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గింజుపల్లి రమేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. కార్యకర్తలకు ఎప్పుడు ఆపద వచ్చినా పార్టీ అండగా ఉంటుందన్నారు. పార్టీ అభివృద్ధి, బలోపేతానికి కృషి చేసిన వారికి పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మురళి, సతీష్, వెంకన్న, నాగులు, రాంబాబు, గోరియ, రాంబాబు, నవీన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతిపిత ఆశయాలు సాధించాలి

**నడిగూడెం, జనవరి 30 (ప్రభాతవార్త)**

మండల కేంద్రమైన నడిగూడెంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన చురుకైన పాత్ర పోషించారన్నారు. ఆయన ఆశయాలను సాధించాలన్నారు. అహింసా సిద్ధాంతంతో బ్రిటీష్ వారిని గడగడలాడించి ఎన్నో ఉద్యమాలు చేపట్టి దేశానికి స్వాతంత్ర్యం రావడానికి అహర్నిశలు శ్రమించారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిల్లంచర్ల సత్యనారాయణ, ఎంపిటిసి గుండు శ్రీనివాస్, నాయకులు గుండు శ్రీనివాస్, సుధీర్, దున్నా శ్రీనివాస్, ఉపేందర్, జలీల్, మోహన్‌రావు, శ్రీనివాసరావు, కృష్ణయ్య, సూర్యప్రకాష్‌రావు తదితరులు పాల్గొన్నారు.



# అంధత్వ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**కోదాడ టౌన్, జనవరి 30 (ప్రభాతవార్త)**

అంధకారం అలుముకున్న పేదల జీవితాలలో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించి అంధకారం అలుముకున్న పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని, దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కంటి చూపు సమస్యలతో బాధపడే వారి బాధలు తీర్చేందుకు ప్రభుత్వం ముందు చూపుతో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి పేద ప్రజల బాధలు తొలగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వీరేంద్ర నాథ్, వార్డు కౌన్సిలర్ శిరీషా శ్రవణ్, ఆరోగ్య విస్తరణాధికారి సాంబ శివరావు, ఆరోగ్య కార్యకర్తలు మంగ, కల్పన, ఆశా కార్యకర్తలు, మెప్మా అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి


**కోదాడ రూరల్, జనవరి 30 (ప్రభాతవార్త)**



కోదాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా పాత మండల పరిషత్ కార్యాలయంలో, గాంధీ పార్కులో ఉన్న గాంధీజీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ హాజరై మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహనీయుడు మహాత్మా గాంధీ అని వారి అడుగుజాడల్లో మనమందరం నడవాలని ఈ సందర్భంగా కోరారు. వారి ఆశయాల సాధన కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు పైడిమర్రి నారాయణరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపటి పద్మ మధుసూదన్, ఎంపిపి కవితారెడ్డి, గరిణె కోటేశ్వరరావు, గరిణె శ్రీధర్, మీలా సత్యనారాయణ, పందిరి సత్యనారాయణ, గరిడేపల్లి లక్ష్మణ్‌రావు, మేళ్లచెరువు కిషోర్, వంగవీటి శేఖర్, గునుగుంట్ల సాయి, జగిని ప్రసాద్, బెలిదె అశోక్, రాయపూడి వెంకటనారాయణ, నకిరేకంటి జగన్, లక్ష్మీనారాయణ, ఒరుగంటి పాండు, మల్లేశ్వరరావు, యాదా సుధాకర్, చల్లా విజయశేఖర్, ఇమ్మడి రమేష్, వంగవీటి శ్రీను, వెంపటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేసిన పూర్వ విద్యార్థులు

**నడిగూడెం, జనవరి 30 (ప్రభాతవార్త)**



మండలంలోని కరివిరాల గ్రామానికి చెందిన పాతకొట్ల కృష్ణయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో పూర్వ విద్యార్థులు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. 1999 - 2001 బ్యాచ్ రాజపేట పూర్వ విద్యార్థులు సోమవారం ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ఇంటలిజెన్స్ సీఐ ఎం. దశరథ, బిసీస్సీ ఉపాధ్యక్షుడు దశరథ, స్వేరోస్ బోయిళ్ల వెంకట్, రాజ్‌కుమార్, దానయ్య, రమేష్, సత్యం, శ్రీనివాస్, సుధాకర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## అమరుల ఆశయాలు ఆదర్శంగా తీసుకోవాలి

నడిగూడెం, జనవరి 30 (ప్రభాతవార్త)



ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానికంగా కామ్రేడ్ జూలకంటి పులీందర్‌రెడ్డి 10వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్, సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న, మండల సిపిఎం కార్యదర్శి బెల్ల కొండ సత్యనారాయణ, బృందావనపురం సర్పంచ్ బెల్లంకొండ హనుమయ్య తదితరులు పులీందర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మునగాల పరగణాలో పార్టీ పటిష్టతకు, ప్రజా ఉద్యమాల్లో ఆయన చురుకైన పాత్ర పోషించారన్నారు. అమరుల ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా పెత్తందార్లను ఎదురించి రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కందుల సంజీవ్, కిన్నెర వెంకన్న, సుభాని, ఆనంద్, కిరణ్, గోపి, వీరస్వామి, కొరట్ల శ్రీనివాస్, ప్రసాద్, వెంకటేశ్వర్లు, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.


## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి

కోదాడ రూరల్, జనవరి 30 (ప్రభాతవార్త)

కోదాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి వేడుకలను సోమవారం నిర్వహించారు. పట్టణంలోని బస్టాండ్ వద్ద గల మహాత్మ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్రోద్యమంలో గాంధీజి పాత్ర కీలకమన్నారు. జాతిపిత మహాత్మ గాంధీ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ ఆయన చూపిన మార్గంలోనే చివరి వరకు నడిచారని తెలుపుతూ అందుకే జాతిపిత మహాత్మా గాంధీ జాతిపిత, వర్ధంతి వేడుకలు నేడు ప్రపంచ వ్యాప్తంగా చేసుకోవడం జరుగుతుందన్నారు. దేశాభివృద్ధికి గాంధీజి ఎంతో కృషి చేశారని ఈ సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు షాబుద్దీన్, కోటిరెడ్డి, గంధం యాదగిరి, కర్రి సుబ్బారావు, చింతలపాటి శ్రీనివాసరావు, శ్రీనివాస్‌రెడ్డి, గరిణె శ్రీధర్, బాల్‌రెడ్డి, బాగ్దాద్, కాంపాటి శ్రీను, బాజాన్, పిడతల శ్రీను, సైదిబాబు, మాతంగి బసవయ్య, ఖాసీం, గులాం, ఎస్‌దాని, బాబా, శోభన్, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్ముని పోరాటం మరువలేనిది

అనంతగిరి, జనవరి 30 (ప్రభాతవార్త)



భారత స్వాతంత్రోద్యమ పోరాటంలో జాతిపిత మహాత్మా గాంధీ చేపట్టిన పోరాటం మరువలేనిదని ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గాంధీజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ, ఎంపీవో, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రూ. 25 వేలు విరాళం

నడిగూడెం, జనవరి 30 (ప్రభాతవార్త)

స్థానిక శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో భోజనశాల నిర్మాణానికి మండల కేంద్రమైన నడిగూడెంకు చెందిన మొరిశెట్టి వెంకటరమణారావు – ఉషారాణి దంపతులు రూ. 25 వేలు సోమవారం విరాళంగా ప్రకటించారు. సాయి సేవా సమితి ట్రస్టు సభ్యులకు అందజేశారు. దాతలు స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి విరాళాలు అందజేస్తుండడంతో భోజనశాల నిర్మాణం పూర్తిగావించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్ష, కార్యదర్శులు మండవ వెంకటేశ్వరరావు, అనంతుల కృష్ణయ్య, ఆలయ అర్చకులు రాజశేఖరశర్మ, సభ్యులు భిక్షం, మహేష్, ఉపేందర్ పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆకర్షితులై టిఆర్ఎస్‌లో చేరికలు

మునగాల, జనవరి 30 (ప్రభాతవార్త)




మండల పరిధిలోని కలకోవ గ్రామానికి చెందిన 10 కుటుంబాలు సోమవారం కోదాడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొ ఒపల్లి వీరబాబు, గన్నా నర్సింహారావుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. కార్యకర్తలకు ఎప్పుడు ఆపద వచ్చినా పార్టీ అండగా ఉంటుందన్నారు. పార్టీ అభివృద్ధి, బలోపేతానికి కృషి చేసిన వారికి పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి సీఎం కెసిఆర్ శ్రీరామరక్ష అన్నారు. సీఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గడప గడపకు చేరుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, మండల నాయకులు గన్నా నర్సింహారావు, చిర్ర శ్రీనివాసరావు, అమరగాని వీరభద్రం, మునగలేటి తిరపయ్య, దొంతగాని సుధాకర్, మునగలేటి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీజి వర్ధంతి

మునగాల, జనవరి 30 (ప్రభాతవార్త)



అహింస, సత్యాగ్రహం అనే ఆయుధాలతో రవి అస్తమించని సామ్రాజ్యాన్ని గడగడలాడించిన స్వాతంత్ర్య సమరయోధుడు, జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు సోమవారం మండల కేంద్రంలో మండల ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ గ్రేటర్ మునగాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి మహాత్మునికి నివాళులు అర్పించారు. శాంతి, సత్యం, అహింసలే ఆయుధాలుగా చరిత్రపై చెరగని ముద్ర వేసిన మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధీ సేవలు మరువలేనివని ఆర్యవైశ్య నాయకులు నల్లపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక పద్మావతి మహిళా పార్కులోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య పోరాటంలో ఆయన నిర్వహించిన పాత్ర మరువలేనిదంటూ ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు కావర్తి మణికంఠకుమార్, లకుమారపు వరప్రసాద్, సర్పంచ్ చింతకాయల ఉపేందర్, జిల్లా కోఆర్డినేటర్ పివిడి ప్రసాద్, వాసా శ్రీనివాసరావు, చిల్లంచర్ల శ్రీనివాసరావు, కందిబండ మంగేష్, చక్క కిషోర్, అర్వపల్లి రామారావు, బొగ్గరపు విజయ్, ఆర్యవైశ్య పెద్దలు, వాసవి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి

చిట్యాల, జనవరి 30 (ప్రభాతవార్త)



ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీకి ఘన నివాళులర్పించారు. పెద్దకాపర్తి శివారులోని గాంధీ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య మహాసభ మహిళా సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షురాలు పందిరి గీత రమేష్, వాసవి క్లబ్ అధ్యక్షులు పొద్దుటూరు శ్రీను, వాసవి క్లబ్, వనితా క్లబ్ మహిళా అధ్యక్షురాలు హైయామా అరుంధతి, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు తేరటపల్లి హనుమంతు, చిట్యాల పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వాసవిద్యాసాగర్, కనకదుర్గ గుడి చైర్మన్ షీలా సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు బూస శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులు వాసా రామ్మోహన్, రంగా వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య యూత్ మండల అధ్యక్షుడు కలకుంట్ల రవికుమార్, ఆర్యవైశ్య సంఘం యూత్ పట్టణ అధ్యక్షుడు వనమా ప్రవీణ్, ఇమ్మడి వెంకన్న, ఇమ్మడి శ్రీనివాసులు, మేడిశెట్టి ఉమాశంకర్, పొద్దుటూరు భవాని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఆర్థిక తోడ్పాటు పిల్లి రామరాజు యాదవ్

నల్లగొండ కల్చరల్,30జనవరి,(ప్రభాతవార్త):



నిత్యం పేద ప్రజల బాగుకోసం పరితపిస్తూ వారిక ఆర్థిక తోడ్పాటు అందిస్తున్నారు బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ టౌన్ ప్రెసిడెంట్, ఆర్‌కెఎస్ ఫౌండేషన్ చైర్మన్ ,8వవార్డు కౌన్సిలర్ పిల్లి రామరాజుయాదవ్.ఈ నేపథ్యం లోనే నల్లగొండ నియోజకవర్గంలో అనారోగ్య కారణాలతో చనిపోయిన కుటుంబాలకు ఆర్థిక భరోసా ఇస్తూ ఆయన అండగా ఉంటున్నారు. నల్లగొండ మున్సిపాలిటీ 20వ వార్డుకు చెందిన చిలకరాజు వెంకమ్మ కుటుంబానికి 10వేలు,అనంతారం గ్రామానికి చెందిన పెరిక శంకరయ్య కుటుంబానికి 10వేలు,కాకుల కొండారం గ్రామానికి చెందినరమణం మౌనిక కుటుంబానికి 10వేలు,నల్లగొండ మున్సిపాలిటీ 20వ వార్డు పెద్దబండకు చెందిన పూల లింగమ్మకు 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో జక్కల సత్తయ్య,బత్తుల నరేష్,కమ్మంపాటి అజయ్, బొడ్డుపల్లి రవి,నాగయ్య, శివ, హరినాథ్:, జైరామ్,అడ్వకేట్ కృష్ణ, పెరిక నాగరాజు, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

## సిద్దార్థ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్‌డే

నల్లగొండ అర్బన్,30జనవరి,(ప్రభాతవార్త):

సోమవారం నల్లగొండ పట్టణంలోని స్థానిక సిద్దార డిగ్రీ, పిజి కళాశాలలో డిగ్రీ ద్వితీయ,తృతీయ విద్యార్థులు డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఫ్రెషర్స్ పాఠర్టీ నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంజి యూనివర్సిటీ ఎంబిఎ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీలక్ష్మి హాజరై మాట్లాడుతూ డిగ్రీ విద్య అత్యంత కీలకమైన దశఅని, ఈ దశలో ఎలాంటి చెడు అలవాట్లకు బానిసకాకుండా కష్టపడి చదవాలని విద్యార్థులకు సూచించారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, అకాడమిక్ డైరెక్టర్ గుండెబోయిన జానయ్య యాదవ్‌లు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ,పట్టుదలతో నిరంతరం శ్రమిస్తే ఉన్నతస్థాయికి చేరుకోవచ్చని, తల్లిదండ్రులకు,కళాశాలకు మంచి పేరు తీసుకురావచ్చని అన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది యాదగిరి, జుబేదా, కృష్ణ, తిరుమలేష్, నాగరాజు, నరేష్, శేఖర్, రమేష్, సందీప్,అస్మా, చందన, మౌనిక , సందీప్, రమ్య,సరిత, సుకన్య, సంధ్యారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఉదారత

## -ఇంటిపెద్దను కోల్పోయి నిరాశ్రయులైన కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం

## -మరో కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

వలిగొండ, ప్రభాతవార్త :

ఇటీవల వలిగొండ మల్లెపెళ్ళికి చెందిన పల్లెర్ల ప్రకాష్ అనే వ్యక్తి మరణించారు. విషయం తెలుసుకున్న భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి పల్లెర్ల ప్రకాష్ కుటుంబానికి పరామర్శించి, మనోధైర్యం కల్పించి, బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ మీ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా లక్ష రూపాయలు ఇచ్చానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం సోమవారం ప్రకాష్ కుటుంబానికి లక్ష రూపాయలను తన డబ్బులను అందజేశారు. అదేవిధంగా గాదె రేణుక కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.16వేల చెక్కును అందజేశారు. పైళ్ళ వెంట బిఆర్ఎస్ వలిగొండ పట్టణ అధ్యక్షులు ఎమ్మె లింగస్వామి, మండల ప్రధాన కార్యదర్శి ఐటిపాముల రవీందర్, కొండూరు వెంకటేషం, ఎమ్మె లక్ష్మయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు ఐటిపాముల ప్రభాకర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఏడవెళ్ళి శాంతికుమార్, మండల ఉపాధ్యక్షులు ఈతాప నరసింహ, ఏఎంసీ మరియు గుట్ట సింగిల్ విండో డైరెక్టర్లు పోలేపాక సత్యనారాయణ, పోలోపాక భిక్షపతి, ఎక్కలదేవి శ్రీనివాస్, రేగు కొమురయ్య,



బుంగమట్ల సుధాకర్, గ్రంథాలయ చైర్మన్ పబ్బు వెంకటరమణ, వైస్ చైర్మన్ పల్లెర్ల రామచంద్రం, మైనార్టీ మండల ప్రధాన కార్యదర్శి మహ్మద్ అఫ్రోజ్ పట్టణ యూత్ అధ్యక్షుడు మహమ్మద్ ఆజాం, పబ్బు శేట్టయ్య, యార సతీష్, పోలెపాక శ్రీశైలం, కొక్కల శ్రీశైలం, గంధమల్ల నరసింహ, జనగం నాగేందర్, కడమంచి కుమార్, మల్గబాల్, నరసింహ, నిలిగొండ ఉదయ్, తదితరులు ఉన్నారు.

# ఘనంగా గాంధీ వర్ధంతి

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :


జాతిపిత మహాత్మగాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. నేతాజీ యువజన మండలీ, మండల కాంగ్రెస్ పార్టీ, మండల ఆరవైశ్య సంఘం ఆధ్వర్యంలో వేరువేరుగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండా మంగమ్మశ్రీశైలం, జడ్పీటీసీ కే.నరేందర్‌గుప్తా, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు యాసా లక్ష్మారెడ్డి, సర్పంచ్‌లు ఫోరం అధ్యక్షులు జిన్నాయికోడె నగేష్, నాయకులు కందడి అనంతరెడ్డి, ఎం.వెంకటేశ్వర్లు, ఎం.సిద్దులు, పీ.మల్లేశం, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పొలిశెట్టి నర్సయ్య, నాయకులు మురారిశెట్టి మల్లేశం, దారం ఆంజనేయులు, టి.హరినాథం, డి.రమేష్, డి.నగేష్, శ్రీహరి, జీ.సత్యనారాయణ, నేతాజీ



యువజన మండలి అధ్యక్షులు ప్రతికంఠం, శంతన్‌రాజు, ఎలిమినేటి మురళీకృష్ణ, చెరుకు శ్రీనివాస్, యాసా మహేందర్‌రెడ్డి, బూడిద శేఖర్, నాతి మల్లికార్జున్, సుభాష్, తదితరులు ఉన్నారు.

# మల్లన్నకు ప్రత్యేక పూజలు చేసిన అయ్యిలయ్య

తుర్కపల్లి, ప్రభాతవార్త :



తుర్కపల్లి మండలం రుస్తాపూర్ గ్రామంలో అంగరంగ వైభవోపేతంగా నిర్వహిస్తున్న శ్రీభ్రమరంగ మల్లికార్జునస్వామి, రేణుక ఎల్లమ్మ తల్లి వారి బ్రహ్మోత్సవాలలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల అయిలయ్య, సోమవారం రుస్తాపూర్ చౌరస్తా నుండి ర్యాలీతో వెళ్ళి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, పెద్ద సంఖ్యలో బీర్ల అయిలయ్య స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని దేవుడిని కోరుతున్నానని అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఎంపీటీసీ, మండల నాయకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన పడాల శ్రీనివాస్

తుర్కపల్లి, ప్రభాతవార్త :



తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కానుగంటి సాయిలు అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబానికి సోమవారం బిజేపీ రాష్ట్ర నాయకులు ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పడాల శ్రీనివాస్ రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో జక్కుల వెంకటేష్‌యాదవ్, గ్రామశాఖ అధ్యక్షులు యేశాబోయిన నాగరాజు, బిజేపీ మండల నాయకులు కానుగాంటి భాస్కర్ యాదవ్, బరిగే మహేందర్, తాటికొండ నర్సింహులు, యాశాబోయిన క్రాంతి, కనకరాజు, తాటికొండ ప్రకాష్, ఉట్కూర్ చింటూ, పిట్టల జాంగిర్, వారి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# పాతగుట్టలో ముగిసిన అధ్యయనోత్సవాలు

## -నేటి నుండి బ్రహ్మోత్సవాలు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి క్షేత్రం పాత గుట్టలో నాలుగు రోజులుగా కొనసాగుతున్న అధ్యయనోత్సవాలు సోమవారం నూత్తందాది చత్పరా కార్యక్రమంతో ముగిసాయి. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లను ఊరేగించారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్ఛారణలు చేయగా ఆలయ ఏఈఓ గజ్వేల్ రమేష్‌బాబు కార్యక్రమంలో పాల్గొన్నారు. 31వ తేదీ మంగళవారం నుండి ఫిబ్రవరి 6వ తేదీ వరకు వారం రోజుల పాటు పాత గుట్ట బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. మంగళవారం ఉదయం స్వస్తి వాచనంతో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టానున్నారు. అందుకోసం ఆలయాన్ని ముస్తాబు చేసి అన్ని ఏర్పాట్లను చేశారు.



# కేజీబీవీ పాఠశాలలో సేఫ్టీ క్లినిక్

తుర్కపల్లి, ప్రభాతవార్త :




తుర్కపల్లి మండలం రాంపూర్‌లో గల కేజీబీవీ పాఠశాలలో సోమవారం సేఫ్టీ కినిక్‌లో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, ఐఓసీఎల్ సేల్స్ అధికారి దిలీప్ నాయక్, శ్రీవైష్ణవి ఇండెన్ గ్రామీణ విత్రాక్ ప్రోప్రైటర్ పడాల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. రానున్న రోజులలో ఎండాకాల ం ప్రారంభమవుతుందని, కావున ఎల్పీజీ వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఈ మధ్య కొత్తగా మార్కెట్లోకి వచ్చిన కాంపోజిట్ 10 కేజీ సిలిండర్, ఫైవ్ కేజీ చోటు సిలింగర్ గురించి వారికి వివరించారు. ప్రతి ఒక్కరూ రబ్బర్ ట్యూబ్‌ని కాలపరిమితి దాటిన వాటిని మార్చుకోవాలని, ఐఎస్ఐ గల స్టవ్‌ని వాడాలని, గ్యాస్ లీకేజీ జరిగినప్పుడు 1906 గురించి గ్యాస్ బుకింగ్ కొరకు మిస్డ్ కాల్, వాట్సాప్ ద్వారా, ఇతన సాధన ద్వారా బుకింగ్ చేయడం గురించి వివరించారు. అనంతరం వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ స్పెషల్ ఆఫీసర్ అనిత, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రిన్సిపల్ లక్ష్మీకాంత్‌కుమార్‌కు ఘనసన్మానం

వలిగొండ, ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యాదాద్రి భువనరిగి జిల్లా ఉత్తమ ప్రిన్సిపల్‌గా శ్రీవెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాల డి.లక్ష్మీకాంత్‌కుమార్ ఎన్నికై గణతంత్ర దినోత్సవం రోజున జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతులమీదుగా అవార్డు తీసుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం కళాశాల సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విక్రంబాబు, సోమశేఖర్, సుందర్, భిక్షం, మురళి, విజయ్, సురేష్, సంధ్యారాణి, జాకీర్, ఫయిమ్, తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు నివారణ దినోత్సవం సందర్భంగా సామూహిక ప్రతిజ్ఞ

రాజాపేట ప్రభాతవార్త:



కుష్టు నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం రాజాపేట మహాత్మ గాంధీ విగ్రహం ముందు ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సుప్రియ ఆధ్వర్యంలో సామూహికంగా ప్రతిజ్ఞ నిర్వహించారు. జాతిపిత మహాత్మ గంధీ కన్న కలలను నిజం చేయాలంటూ డాక్టర్ కోరారు. మహాత్ముని ఆశయ సాధనలో భాగస్వాములమవుతామని సామూహికంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, పెద్ది సంతోష్, డాక్టర్ సుప్రియ, బెజుగం శ్రీనివాసులు, పుల్లూరి శ్రీనివాసులు, బుడుమ సత్యనారాయణ, ఇమ్మడి నర్సింలు, ఉప్పల శ్రీనివాసులు, బెజగం చంద్రశేఖర్, పాండవుల బసవయ్య, మనోహర్, దీపక్, బాబు, మధు, చిన్నం నగేష్, సకినాల శ్రీనివాసులు, కోయ బాబు, నరసింహులు, ఆశా వర్కర్ అనిత, ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతిని కుటుంబానిక బీర్ల ఐలయ్య సాయం

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదగిరిగుట్ట మండల చిన్న కందుకూరు గ్రామానికి చెందిన సుబ్బూరి రవి అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి బీర్ల ఐలయ్య కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.

# పేదల కోసం పోరాడేది కమ్యూనిస్టులే

డిండి, జనవరి 30 (ప్రభాతవార్త



భారత కమ్యూనిస్టు పార్టీ 98వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శేషాయికుంట గ్రామంలో ఘనంగా నిర్వహించారు. జండా ఆవిష్కరణ సీనియర్ కామ్రేడ్ చంద్రయ్య గారి చేతుల మీదుగా ఆవిష్కరించగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు రమావత్ అంజయ్యనాయక్ మాట్లాడుతూ పేదల ప్రజల కోసం నిత్యం పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అంటూ 97 సంవత్సరాలు పూర్తి చేసుకుని 98వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా వాడ వాడల ఎర్రజెండాను ఎగుర వేయనున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరూ పార్టీ కార్య క్రమాల్లో పాల్గొని ప్రతి సమస్య మీద నిరంతరం పోరాటాలను నిర్వ హించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై పెనుభారాలు మోపుతూ నిత్యం ప్రజలను ఇబ్బందుల గురి చేస్తున్న ప్రభుత్వాలను గద్దె దించాలని మీకు ఏ సమస్య వచ్చినా తెలియజేయాలని నిత్యం మీ వెంటే ఉంటానన్నారు. ఈకార్యక్రమంలో మండలకార్యదర్శి శ్రీరామదాసుకనకాచారి, మండల సహాయ కార్యదర్శి బొల్లె శైలేష్,ఎనమల నవీన్,నూనె వెంకటేశ్వర్లు, తవక్లాపూర్ కార్యదర్శి వంకేశ్వరం చక్రి,ఇదమయ్య, పార్టీ సభ్యులు పాల్గొన్నారు. తదనంతరం గ్రామ శాఖ సమావేశంలో ఏకగ్రీవంగా నూతన కార్యదర్శి ఒర్సు తిరుపతయ్య, సహాయ కార్యదర్శి వరికిప్పల(బండి) చంద్రయ్యలను ఎన్నుకున్నారు.

# పలువురి కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే వీరేశం పరామర్శ

కట్టంగూర్, జనవరి 30 (ప్రభాతవార్త



మండలంలోని ముత్యాలమ్మగూడెంలో సోమవారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పలువురి కుటుంబాలను పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన సోముల వంశీ కుటుంబసభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం తాటిచెట్టుపైనుంచి కిందపడి ఇంటివద్ద విశ్రాంతి పొందుతున్న వనం రాములును పరా మరి ్శంచారు. అనంతరం విద్యార్థినేత నిమ్మనగోటి శ్రీను వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులరి ్పంచి కుటుంబసభ్యులను పరామర్శించి రూ.40వేల ఆర్థిక సహాయం అందజేశారు. మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం వెంట మాజీ జడ్పీటీసి,ఎంపిటిసి 2 మాద యాదగిరి, సర్పంచి సుంకరబోయిన వెంకన్న, ఉపసర్పంచి నిమ్మనగోటి లింగస్వామి, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, వనం రాంబాబు, ఐతగోని సైదులు తదితరులు ఉన్నారు.

# అమరులకు ఘన నివాళులు

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ



అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణ త్యాగం చేసి అమరులైన అమర వీరులను స్మరిస్తూ రెండు నిముషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి మోతిలాల్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వేతనాలు చెల్లించాలి

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 30 ప్రభాతవార్త



సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కార్మికులకు నెలకు రూ.22,000లు వేతనం అందించాలని ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధా న కార్యదర్శి ఎరగాని నాగన్నగౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలో కార్మికులతో జరిగిన గేట్ సమావేశ ంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్థానిక బాయిల్ రైస్‌మిల్స్ డ్రైవర్స్ వేతనం ఒప్పందం ప్రకారం వేతనం చెల్లి ంచి వారి సమస్యను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలన్నారు. ఈఎస్ఐ, డిస్పెన్స రీలలో అన్ని రకాల మందు లు అందుబాటులో ఉంచాలన్నారు. పిఎఫ్ చెల్లింపులో పారదర్శకత ఉండాలన్నారు. ఐఎన్‌టియుసి నాయకులు బెల ్లంకొండ గురవయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో టిఆర్ఎస్‌కెవి నాయకులు పచ్చిపాల ఉపేందర్, సిఐటియు నాయకులు పర్వతాలు, శీతల రోషపతి, సలికంటి జానయ్య, సైదులు,కోటేశ్వరరావు, రాము, మల్లయ్య,ముక్కంటి, శ్రీను, వీరబాబు, వెంకన్న తదితరులు పాల్గొ ్నన్నారు.

# జోనల్ స్పోర్ట్స్ మీట్‌లో చైతన్య విద్యార్థుల ప్రతిభ

హుజూర్‌నగర్ జనవరి 30 ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీచైతన్య టెక్నోస్కూల్‌కు చెందిన విద్యార్థులు ఈ నెల 28న మిర్యాలగూడలో జరిగిన శ్రీచైతన్యస్కూల్స జోనల్ స్పోర్ట్స్ మీట్‌లో అత్యు త్తమ ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ పోసాని వెంకటరమణ అనా ్నరు. సీనియర్ బాలికల విభాగంలో కోకో, త్రోబాల్ క్రీడలలో ప్రథమ బహుమతిని గెలుచు కున్నారు. సీనియర్ బాలుర విభాగంలో కబడ్డీ, కోకో క్రీడలలో ద్వితీయ బహుమతిని పొందారు. చెస్ సీనియర్ బాలికల, జూనియర్ బాలుర విభాగంలో మొదటి బహుమతి సాధించారు. జూనియర్ బాల బాలికలు 100 మీటర్ల రెండు విభాగాలలో ప్రథమ బహుమతిని గెలుచు కున్నారు. క్యారమ్స్ సీనియర్ బాలికల విభాగంలో ద్వితీయ బహుమతి పొందారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జ ్లు ప్రేమ్‌సాగర్, శ్రీనివాసరెడ్డి, సౌజన్య, ఏవో వెంకటరెడ్డి, పిఈటి అనిల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ వర్ధంతి

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 30 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వ హించారు. ఈ సంద ర్భంగా స్థానిక గాంధీ పార్క్ సెంటర్‌లో గల గాంధీ విగ్రహానికి పూల మాలలువేసి నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు ఒరుగంటి నర్సింహారావు, మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పొలిశెట్టి వెంకట నర్సింహరావు, వర్తక సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్‌బాబు, ఆవోపా ప్రెసిడెంట్ హనుమంతరావు, 4వ వార్డు కౌన్సిలర్‌ఒరుగంటి నాగేశ్వరరావు, పూరె వెంకయ్య, గజ్జి ప్రభాకర్, ఎస్.నర్సింహారావు, వంకాయల పద్మ, తమ్మన సుజాత, ఆరేటి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దకాపర్తి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి


చిట్యాల రూరల్, జనవరి 30 ప్రభాతవార్త



జాతిపిత మహాత్మా గాంధీ 75వ వర్ధంతిని పురస్కరించుకుని మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర ్భంగా మహాత్మా గాంధీ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుత్తా లవకుమార్‌రెడ్డి, వార్డు సభ్యులు ఒర్సు శ్రీను, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి తిరుమలేష్, గుండెబోయిన శంకరయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య ఔదార్యం

తుర్కపల్లి, ప్రభాతవార్త :



తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన మాదాసు వజ్రమ్మ, కొన్ని సుగుణ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో ఒక్కో కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని, అదేవిధంగా గ్రామానికి చెందిన రెబ్బ హనుమంతు అనారోగ్యంతో ఉండడంతో అతని కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, పీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ కార్యదర్శి పవన్‌రాజు, గ్రామశాఖ అధ్యక్షుడు కొన్న దుర్గాసులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోనె నర్సింహులు, గోనె గణేష్, సింగం శ్రీను, వార్డు సభ్యుడు బోదాసు కృష్ణ, యూత్ కాంగ్రెస్ నాయకులు కొన్ని ఆకాష్, శ్రీహరిబాబు, గణేష్, భాను, మహేందర్, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీపీ

తుర్కపల్లి, ప్రభాతవార్త :



తుర్కపల్లి మండల పరిషత్తు నిధుల నుండి రూ.10లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు నిర్మాణ పనులను ఎంపీపీ భూక్యా సుశీల, రవీందర్‌నాయక్ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, పార్టీ సెక్రటరి ఆఫ్ జనరల్ సాగర్ల పరమేష్, పీఏసీఎస్ డైరెక్టర్ గిద్దె అండమ్మ, ప్రధాన కార్యదర్శి మాడిశెట్టి సురేందర్, ఎంపీడీవో మానే ఉమాదేవి,మాజీ ఎంపీటీసీలు కొండం రఘురాములు, బానోతు భాస్కర్‌నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుగులోతు బద్దునాయక్, నాయకులు చాడ కరుణాకర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు మాధవరం కృష్ణ, ఇబ్రహీంపూర్ గ్రామశాఖ అధ్యక్షులు బూరుగు మధుసూదన్‌రెడ్డి, దత్తాయిపల్లి మాజీ సర్పంచ్ సుచ్చు రమేష్‌యాదవ్, దత్తాయిపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# యాదవ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

## ...ముఖ్య అతిథిగా విచ్చేన నాగార్జునసాగర్ ఎమ్మెల్యే భగత్‌కుమార్

నల్లగొండ కల్చరల్,30జనవరి,ప్రభాతవార్త: యాదవ ఉద్యోగులతోపాటు యాదవులంతా ఐక్యతతో మెలిగి హక్కుల సాధన కోసం కృషి చేయాలని నాగార్జున సాగర్ శాసన సభ్యులు నోముల భగత్ అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని యాదవ సంఘం భవనంలో యాదవ ఉద్యోగుల సంఘం 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ముఖ్యఅతిధిగా విచ్చేసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భగత్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం యాదవుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందన్నారు.ఉద్యోగులకు సంబందించిన తన దృష్టికి వచ్చిన ఏ సమస్య ఐనా పరిష్కరించడానికి సిద్దంగా ఉంటానన్నారు.యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షడు తరాల పరమేశ్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిఐ కొట్టె ఏడుకొండలు యాదవ్, జిల్లా



ప్రధాన కార్యదర్శి అర్వ అశోక్ కుమార్ యాదవ్, యాదవ సంఘం అధ్యక్షుడు లొడంగి గోవర్ధన్‌యాదవ్,ప్రధాన కార్యదర్శి ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్, పల్లెబోయిన కాశీరాములు యాదవ:, పిల్లి రామరాజు యాదవ్, వెంకన్నయాదవ్, సుదాకర్‌యాదవ్,ఎల్వీయాదవ్, మల్లయ్య యాదవ్, వెంకటేశం యాదవ్, వంగూరి నారాయణ యాదవ్, తదితరలు పాల్గొన్నారు.

## సాయి యాదాద్రి సేవాశ్రమ అభివృద్ధికి కృషి చేస్తాం

చౌటుప్పల్, జనవరి 30 ప్రభాతవార్త



సాయి యాదాద్రి సేవాశ్రమం ను మరింత బలోపేతం చేసేందుకు తాము నిరతరం పాటుపడుతామని రెడ్‌క్రాస్ అధ్యక్షులు ఢిల్లీ శంకర్‌రెడ్డి అన్నారు. పెద్దకొండూరులోని సాయి యాదాద్రి సేవాశ్రమాన్ని సోమవారం వారు సందిర్శంచారు. వృద్దులకు తాము చేదోడు.. వాదోడుగా ఉంటామన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా సభ్యులు మంచికంటి రమేష్‌గుప్తా, మండల వైస్ చైర్మన్ దాసోజు భిక్షమాచారి, కార్యదర్శి ఢిల్లీ మాధవరెడ్డి, కోశాధికారి తోర్పునూరి మల్లేశంగౌడ్, సభ్లుయు తిరందాసు వెంకన్న, సుక్క సుదర్శన్, దాచెపల్లి రఘు, ఆశ్రమ నిర్వాహకులు దబ్బెటి అశోక్, ఎస్.మహేష్ తదితరులున్నారు.

## రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా కృషి : టి.పిసిసి ప్రధాన కార్యదర్శి చల్లమల్ల

చౌటుప్పల్, జనవరి 30 ప్రభాతవార్త రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని టి.పిసిసి ప్రధాన కార్యదర్శి చల్లమల్ల కృష్ణారెడ్డి అన్నారు. స్థానిక రాజీవ్ స్మారక భవన్‌లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నెలకొన్న అసమానతలను తొలగించేందుకు రాహుల్‌గాంధీతో నాయకత్వంలో చేపట్టిన జూడో యాత్ర దోహద పడుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. చౌటుప్పల్ మండలంలో ఫిబ్రవరి 1వ తేదీ నుంచి హాత్ సే హాత్ జూడో అభియాన్ యాత్ర దండుమల్కాపురంలోని శ్రీశ్రీశ్రీ ఆంథోల్ మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనతంరం మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో డిసిసి ప్రధాన కార్యదర్శి ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహా, మాజీ ఎంపిపి చిక్కా నర్సింహా, జింద్రు అంజిరెడ్డి, సీనియర్ నాయకులు తదితరులున్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్ధిక సహాయం అందజేత


చౌటుప్పల్, జనవరి 30 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం గ్రామానికి చెందిన సీనియర్ బిజెపి కార్యకర్త పగిళ్ల నర్సిరెడ్డి మృతి చెందడం పట్ల బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డా॥గొంగిడి మనోహర్‌రెడ్డి సహకారంతో మంజూరు చేసిన రూ.లక్షను సోమవారం మృతుని కుటుంబ సభ్యులకు బిజెపి మండల అధ్యక్షులు రిక్కల సుధాకర్‌రెడ్డి అందజేశారు. కుటుంబ సభ్యులను పరమార్శించారు. ఈ కార్యక్రమంలో పక్కీరు శ్రీనివాస్‌రెడ్డి, వట్టి పెద్దులు, కొంతం బుచ్చిరెడ్డి, పిసాటి దామోదర్‌రెడ్డి, కొంతం కృష్ణారెడ్డి, బద్రి లింగయ్య, గుర్రం రవీందర్, కొంతం సత్తిరెడ్డి, పిసాటి మల్లారెడ్డి, లింగస్వామి, స్వామి, సాయిబాబా, మల్లి కార్జున్, శ్రావణ్, రవీందర్‌రెడ్డి, సామిడి నవీన్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, హరీష్, వెంకట్, భరత్, ప్రవీణ్, రాజు, వెంకటేశం, శేఖర్‌రెడ్డి తదితరులున్నారు.

## ఘనంగా ఫిజియాలజీ విభాగం వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

బీబీనగర్, జనవరి 30 ప్రభాతవార్త



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్‌లోని ఎయిమ్స్ ఆస్పత్రిలో డా॥నితిన్ అశోక్ జాన్, డా॥మాధురి తరణికాంతిల ఆధ్వర్యంలో విజయాలజీ విభాగం మూడో వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆరోగ్యం వ్యాధికి సంబంధించిన వివరణపై నిర్వహించిన వర్క్‌షాపు ద్వారా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి 30 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాంచీలోని సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైకియాట్రీలోని డా॥సాయికృష్ణ టిక్కతో పాటు ఎయిమ్స్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ డా॥వికాస్ బాటియా, అకాడమిక్స్ డీన్ డా॥రాహుల్ నారంగ్, మెడికల్ సూపరిండెంట్ డా॥నీరజ్ అగర్వాల్, డీన్ రిసర్చ్ డా॥ సంగీత సంపత్, వివిధ విభాగాల అధిపతులు, ఫ్యాకల్టీ సభ్యులు పాల్గొన్నారు.

## గాంధీజి ఆశయసాధనకు కృషి చేయాలి

చిట్యాల రూరల్, జనవరి 30 ప్రభాతవార్త



మండలంలోని పెద్దకాపర్తి గ్రామ శివారులోని మహాత్మా గాంధీ గుడిలో సోమవారం జాతిపిత మహాత్మా గాంధీ గుడిలో సోమవారం గాంధీజి 75వ వర్ధంతిని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మహాత్మునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ అహింసా పద్దతిలో దేశానికి సా ్వతంత్ర్యం తీసుకు వచ్చిన మహాత్మ గాంధీ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు వరమా వెంకటేశ్వర్లు, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు పందిరి గీత రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులు వాసా రాం మోహన్, రంగా వెంకటేశ్వర్లు, వాసవి క్లబ్ అధ్యక్షులు పొద్దుటూరు శ్రీను, వాసవి క్లబ్, వనితా క్లబ్ మహిళా అధ్యక్షురాలు హైమా అరుంధతి, ఆర్య వైశ్య సంఘం మండల అధ్యక్షుడు తేరటపల్లి హనుమంతు, వాసా విద్యాసాగర్, శీలా సత్యనారాయణ, కలకుంట్ల రవికుమార్, వనమా ప్రవీణ్, ఇమ్మడి వెంకన్న, ఇమ్మడి శ్రీనివాసులు, మేడిశెట్టి ఉమాశంకర్, పొద్దుటూరు భవాని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పదవతరగతి విద్యార్థులకు స్నాక్స్ అందజేసిన ఎంపిపి రేఖ శ్రీధర్‌రెడ్డి

కొండమల్లేపల్లి,30జనవరి,ప్రభాతవార్త:



కొండమల్లేపల్లి జెడ్‌పిహెచ్‌ఎస్‌లో 10వతరగతి విద్యార్థులకు ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి సోమవారం స్నాక్స్ అందజేశారు.పాఠశాలలోని విద్యార్థులకు సాయంత్రం స్టడీ అవర్‌లో స్నాక్స్ ఏర్పాటు చేయాలని ఎంపిపిని కోరడంతో వెంటనే స్పందించిన ఎంపిపి రేఖశ్రీధర్‌రెడ్డి విద్యార్థులకు స్నాక్స్ అందజేశారు.10వతరగతి బోర్డు పరీక్షలో విద్యార్థులు కష్టపడి మంచి మార్కులు తెచ్చుకోవాలని ఈ సందర్భంగా విద్యార్థులకు ఆమె సూచించారు.నేటి నుండి రెండు నెలలపాటు 10వ తరగతివిద్యార్థులకు స్నాక్స్ అందజేస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎంపిటిసి రాణి రాజునాయక్, మంగ్యానాయక్, ఉపాద్యాయులు లోక్యనాయక్, నరసింహ, మహేందర్, సేవనాయక్, కార్తీక్, అంజి,నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## అల్లాపురంలో 'దివీస్' ఉచిత పశువైద్య శిబిరం

చౌటుప్పల్, జనవరి 30 ప్రభాతవార్త దివీస్ యాజమాన్యం గ్రామాల అభివృద్ధి కోసం అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని అల్లాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి రజిత, మండల పశువైద్య అధికారి డా॥శ్రావణ్‌కుమార్‌లు అన్నారు. దివీస్ యాజమాన్యం గ్రామంలోని పాడి గేదెల కోసం ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరాన్ని సోమవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువులకు, గేదెలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా సమకూర్చిన మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డా॥పృద్వీరాజ్, వైద్య సిబ్బంది దివీస్ దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు, అధికారులు బి.గోపి, వి.వంశీకృష్ణ, రైతులు, గ్రామస్తులు తదితరులున్నారు.



# సమాచార హక్కు చట్ట ఫలాలు ప్రజలందరికీ అందాలి

*కోదాడ టౌన్, జనవరి 30 ప్రభాతవార్త*

సమాచార హక్కు చట్టంతోనే ప్రభుత్వ అధికారుల్లో జవాబుదారీతనం పెరిగిందని కోదాడ డిఎస్పీ వెంకటేశ్వరరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని వారి కార్యాలయంలో కోదాడ నియోజకవర్గ సమాచార హకు ్క వికాస సమితి ఆధ్వర్యంలో ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా అధ్యక్షుడు గుంతకండ్ల ముకుందరెడ్డితో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రతి పౌరుడు ఏశాఖలోనైనా సమాచారం తెలుసుకోవచ్చని చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు. చట్టాన్ని అడ్డం పెట్టుకుని బెదిరింపు ధోరణకులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సమాచార హక్కు చట్టం ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటుందన్నారు. సమాచార హక్కు వికాస సమితి సభ్యులు సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి



చేకూరి శివ, నియోజకవర్గ అధ్యక్షుడు పగిడిపల్లి ఏసుపాదం, జిల్లా కార్యదర్శి కిన్నెర ఉపేందర్‌రావు, కాసర్ల రాజశేఖర్, దండా వెంకటరెడ్డి, కర్ల కాంతారావు, వేనేపల్లి యాదగిరిరావు, గురుస్వామి, బాజీ, కొండయ్య, మాతంగి శ్రీను, ఎండి బాలేసాబ్ తదితరులు పాల్గొన్నారు.

# కంటివెలుగుపై ప్రజలకు అవగాహన కల్పించాలి

## .....క్వాలిటి కంట్రోల్ అధికారి డాక్టర్ సుదీర్

*చింతపల్లి,30జనవరి,ప్రభాతవార్త:*



కంటివెలుగు శిభిరాలపై గడప గడపకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని క్వాలిటి కంట్రోల్ అధికారి డాక్టర్ సుదీర్ అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలోని రెండవ దఫా కంటివెలుగు శిభిరాలను సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖి చేశారు. సర్వేంద్రియానాం నయనం ప్రధానం అని,శరీరభాగాల్లో కళ్లు అతిముఖ్యమైనవని, వాటిని చాలా జాగ్రత్తగా చూసుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రభత్వం ప్రవేశపెట్టిన కంటివెలుగు శిభిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కంటి వెలుగు పరీక్షలకు వచ్చే వారకి అసౌకర్యం కలుగకుండా చూసుకోవాలని సంబందిత అధికారులను ఆదేశించారు. వైద్య సిబ్బంది గడపగడపకు వెళ్లి కంటివెలుగు శిభిరాలపైఅవగాహన కల్పించాలని అన్నారు. చింతపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కంటి వెలుగు కేంద్రాలలో1676మందికి కంటి పరీక్షలు నిర్వహించగా ,297 మందికి కళ్ల జోళ్లకు ఆర్డర్ ఇవ్వడం జరిగిందని చింతపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి శ్రీదేవి తెలిపారు. అదేవిదంగా మాల్ ప్రాథమిక ఆరోగ్య కంటివెలుగు కేంద్ర3ఆలలో 851 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 120మందికి కళ్ల అద్దాలు,మందులు ఉచితంగా అందించారు.76మందికి కళ్లజోళ్లకు ఆర్డర్ ఇవ్వడం జరిగిందని మాల్ పిహెచ్‌సి వైద్యాధికారి వంశి తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ అధికారులు మీనా మాదురి, శివకుమార్, శుభశ్రీ, అప్తోమేజిస్టులు సుకన్య, రజిత, ఆరోగ్యయ్య, ఏఎన్ఎంలు, ఆశావర్కర్‌లు, వైద్యసిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ మహాత్మునికి స్వరనీరాజనం

*చిట్యాల రూరల్, జనవరి 30 ప్రభాతవార్త*

జాతిపిత మహాత్మా గాంధీ 75వ వర్ధంతిని పురస్కరించుకుని నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ ఉన్నత పాఠశాలలో సోమవారం 75 మంది విద్యార్థులు ఆయనకు స్వరనీరాజనం పలికారు. రఘుపతి రాఘవ రాజారామ్ పాటను లయ బద్ధంగా ఆలపించారు. జనవరి 30న గాంధీ 75వ వర్ధంతి సందర్భంగా 75 మంది విద్యార్థులు 75సార్లు సామూహికంగా గానం చేసినట్లు ప్రిన్సిపాల్ బొడిగె విజయ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి ఆయన పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించి మాట్లాడారు. ఉప్పు సత్యాగ్రహ సమయంలో దండయాత్రగా కాలినడకన అనుచరులతో వెళ్తున్నప్పుడు గాంధీ ఆలపించిన గీతాన్ని విద్యార్థులతో సాధన చేయించామని చెప్పారు. ధర్మ స్వరూపుడైన రాముని అడుగుజాడల్లో నడుస్తూ దేశభక్తిని పెంపొందించు



కోవాలని సూచిస్తూ ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన వివరించారు. మహాత్మాగాంధీ దేశానికి చేసిన సేవలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొడిగె రాణి, రుద్రారపు లావణ్య, రెడ్డిమళ్ల ప్రశాంతి, మునుకుంట్ల వేణు, రొండి మాధవి, మర్రి రామలింగం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్‌టియుసి నాయకుల మూకుమ్మడి రాజీనామా

*సంస్థాన్‌నారాయణపురం, జనవరి 30 ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం తాము నాటి నుంచి నేటి వరకు పాటుపడుతున్న తమకు పార్టీలో సముచిత స్థానం, గుర్తింపు లేకపోవడం బాదా కరమని గ్రూపు రాజకీయాలతో తాము ఇబ్బందులకు గురై మనోవేధనతో తాము మూకు మ్మడిగా ఐఎన్‌టియుసికి రాజీ నామా చేస్తున్నట్లు ఐఎన్‌టియుసి డివిజన్ ఉపాధ్యక్షులు కరంటోతు ప్రజ్ఞా నాయక్, మండల అధ్యక్షులు రాచకొండ లింగస్వామి, పూలమోని శంకర్, కరంటోతు రాజేందర్‌లు తెలిపారు. సోమవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ తమకు పదవులు ముఖ్యం కాదని, పార్టీ కోసం సైనికుల్లాంటి కార్యకర్తలుగా పనిచేశామన్నారు. తమ రాజీమానా పత్రాలను ఐఎన్‌టియుసి జిల్లా కమిటీకి పంపించామన్నారు.

# అమరుల త్యాగాలు చిరస్మరణీయం

## ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య

*కట్టంగూర్, జనవరి 30 ప్రభాతవార్త*



దేశం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటాలు నిర్వహించిన అమరుల త్యాగాలు చిరస్మరణీయమని ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య పేర్కొన్నారు. ఈమేరకు సోమవారం మండలకేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ,కార్యాలయ సిబ్బందితో కలిసి స్వాతంత్రోద్యమంలో వీరయోధులకు మౌనం పాటించారు.ఈసందర్భంగా జెల్లా ముత్తిలింగయ్య మాట్లాడుతూ నేడు మనమంతా స్వేచ్ఛగా, సంతోషంగా ఉన్నామంటే ఆ త్యాగవీరుల పోరాటాల ఫలితమేనన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పోరెండ్ల సునీత, సూపరింటెండెంట్ చింతమల్ల చలపతి, ఎపిఎం చౌగోని వినోద, ఎపిఓ కడియం రాంమోహన్, పుట్టా వెంకట్‌రెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు శాస్త్రీయ ఆలోచనలవైపు అడుగులు వేయాలి

*దామరచర్ల జనవరి 30 ప్రభాతవార్త*



విదా ్యర్థులు ఆధునిక శా స్త్రీయ విదా ్యవిధానంలో చదువులో అభివృద్ధి సాధించాలని ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మినారాయణ అన్నారు. సోమవారం దామరచర్ల మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన ఎస్ఎఫ్ఐ రాజకీయ శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగాన్ని కాషాయికరణ చేసే విధంగా కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు, కాస్మోటిక్ ఛార్జీలు అందించడంలో వైఫల్యం చెందటంతో గురుకులాలు, సం క్షేమ వసతి గృహాలు, గురుకులాల విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్న పరిస్థితి నెలకొంది. రెండు ప్రభుత్వా లు విద్యారంగాన్ని కార్పోరేటర్లకు దారాదత్తం చేసేలా వ్యవహరిసు ్తందన్నారు. జిల్లాస్థాయిలో ఏర్పాటు చేసిన ఈశిక్షణ తరగతులకు విద్యార్థులు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ ్యక్షులు ఆకారపు నరేష్, డివిజన్ కార్యదర్శి కొర్ర సైదానాయక్, జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్, మండల కార్యదర్శి వీరన్ననాయక్, బుడిగె వెంకటేష్, పోరె రమేష్, రేణుక, పుట్ట సంపత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి జనవరి 30 ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్య లక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించు కొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట ్టపల్లిరావు,కార్యనిర్వ హణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీ నారాయణ చార్యులు, లక్ష్మి నర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు గుంతల పూడ్చివేత

*డిండి, జనవరి 30 ప్రభాతవార్త*

ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో తవక్లాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శికి ఇచ్చిన వినతిపత్రం మేరకు స్పందించి వెంటనే మట్టి మట్టి కొట్టించి రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చివేశారు. వెంటనే స్పందించిన అధికారులకు,ప్రజా ప్రతినిధులకు తవక్లాపూర్ గ్రామ యువజన సమాఖ్య తరఫున సోమవారం పరిశీలించి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎనమల్ల నవీన్, గ్రామస్తులు జి.మహేష్, ఎం.డి.బాబర్, ఎండి మహిమూద్, ఎన్.వెంకటయ్య, ఆర్.కుమార్, సిహెచ్ మహేష్ పాల్గొన్నారు.



# కుమ్మర్ల అభ్యున్నతికి కృషి చేస్తా - ఎమ్మెల్యే

*నార్కట్‌పల్లి,జనవరి 30 ప్రభాతవార్త*

మట్టిని నమ్ముకుని జీవితాలను గడుపుతున్న కుమ్మర్ల అభ్యున్నతికి పూర్తి కృషి చేసాత్నని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు.సోమవారం నార్కట్‌పల్లిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో నార్కట్‌పల్లి శాలివాహనులు తయారు చేసిన మట్టి పాత్రలను ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి రాధారపు భిక్షపతి ఆధ్వర్యంలో అందజేశారు.క్షీణిస్తున్న కుమ్మర్ల వృత్తిని పునర్జీవింప చేయడానికి మట్టిపాత్రల తయారీ కేంద్రము నార్కట్‌పల్లిలో ఏర్పాటు చేయడానికి స్థలం కేటాయించాలని , అదే విధంగా కమ్యునిటీ భవనానికి నిధులు కేటాయించాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి పరిస్థితులలో ఆహారం కలుషితం అవుతున్న సందర్భంగా మట్టి పాత్రలోని ఆహారం ఆరోగ్యంగా ఉంచుతుందని, మండల కేంత్రంలో మట్టి పాత్రల తయారీ కేంద్రానికి స్థలం కేటాయిస్తానని, కమ్యునిటీ భవనానికి కూడా నిధులు కేటాయిస్తామని హామ ఇచ్చారు.కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు నిమ్మనగోటి వెంకన్న,సంఘం బాధ్యులు రాధారపు రమేశ్, యాదగిరి, మాసంపల్లి



సైదులు, బండారు సత్యనారాయణ, రాచకొండ శంకర్, చేతరాజు సత్తయ్య, నరుకుడుబివదెల నర్సింహ్మా, మిడిదొడ్డి రమేశ్, రాధారపు భిక్షం, మల్లేషం, ఒరుగంటి సైదులు, సత్తయ్య, బొడ్డుపల్లి యాదయ్య, అశోక్, రాధారపు శివ శంకర్, మాసంపల్లి సురేందర్, నిమ్మనగోటి రాములు, బొడ్డుపల్లి అంజయ్య, లింగయ్య, కొడిమాల జానకిరాములు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# జాతిపితకు ఘన నివాళి

*నార్కట్‌పల్లి,జనవరి 30 ప్రభాతవార్త*



జాతిపిత మహాత్మాగాంధి వర్ధంతి సందర్భంగా నార్కట్‌పలల్లి మండల ఆర్యవైశ్య నాయకులు స్థానిక వాసవీ భవన్‌లో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.స్వాతంత్ర్యోద్యమంలో ఆయన పాత్రను స్మరించుకున్నారు.కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పాల్వాయి భాస్కర్ రావు, పట్టణ అధ్యక్షుడు ఇడుకుళ్ళ భిక్షమయ్య, ఆర్యవైశ్య నాయకులు దాచెపల్లి రంగయ్య, పసునూరి పాండురంగయ్య, దోసపాటి రఘు, బాశెట్టి శ్రీనివాస్, నల్లగొండ లక్ష్మణ్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీకి నివాళి

*దేవరకొండ, జనవరి 30, ప్రభాతవార్త:*

దేవరకొండ పట్టణంలోని యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అద్యక్షులు కిన్నెర హరికృష్ణ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నేనావత్ బాలునాయక్ సూచన మేరకు స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం 75వ మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కిన్నెర హరికృష్ణ మాట్లాడుతూ అహింస అనే ఆయుధంతో సూర్యుడు అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి, బారతమాతకు బానిసత్వం నుండి విముక్తి కలిగించిన మహోన్నతుడు మహాత్మా గాందీ అని కొనియాడారు. 20వ శతాబ్దంలో మానవాళిని అత్యధికంగా ప్రభావితం చేసిన నాయకుల్లో



ముందు వరుసలో నిలిచిన జాతిపిత అని అన్నారు. సత్యాగ్రతం, అహింస పాటించడానికి ఎంతో ధైర్యం కావాలని నిరూపించిన సహనశీలి అన్నారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కొర్ర రామ్‌సింగ్‌నాయక్, జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి ఎండీ ఉమేర్‌ఖాసీం, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొంద్ర సుజిత్‌యాదవ్, మాజీ కౌన్సిలర్ బత్తుల అమర్, పట్టణ కాంగ్రెస్ నాయకులు ఖదీర్ సలీం, 2వ వార్డు కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు అంకూరి ప్రసాద్, పొట్ట ఆనంద్, ఖాజీమ్, మాతంగి శ్రీనివాస్, అంకూరి రాజేష్, మాజీ ఎంపీటీసీ రాములు, యువజన కాంగ్రెస్ నాయకులు దుబ్బ చరణ్, రామావత్ సాయి రాథోడ్, కేతావత్ సుభాష్, జంగా గిరిష్‌యాదవ్, పర్వతం శ్రీను, ఎండీ ఖైసర్, పొట్ట ఆనంద్‌రావు, రఫీక్, పొట్ట ప్రభు, బచ్చనోని యాదయ్యయాదవ్, రాజు, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్ముని జీవితం అందరికీ ఆదర్శం

*నార్కట్‌పల్లి,జనవరి 30 ప్రభాతవార్త*



జాతిపిత మహాత్మాగాంధి జీవితం అందరికీ ఆదర్శం, కేవలం అహింస, సత్యాగ్రహం అనే ఆయుధాలతోనే ఆయన స్వాతంత్ర్య సంగ్రామాన్ని ముందుకు నడిపించి దేశానికి ఇంగ్లీషు వాళ్ళనుండి స్వాతంత్ర్యం సాధించారని ఆయన జీవితాన్ని ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ముఖ్యంగా నేటి యువత అని నార్కట్‌పల్లి మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.సోమవారం జాతిపిత మహాత్మాగాంధి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు.కార్యాలయంలో ఎంపిడిఓ,మండల అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ బర్మా వెంకటేశ్వరస్వామి పూజ కార్యక్రమంలో పాల్గొన్న బిల్యానాయక్

*దేవరకొండ( నేరడుగొమ్ము), జనవరి 30, ప్రభాతవార్త:*


మాఘమాసం సందర్భంగా నేరేడుగొమ్ము మండలం కాచరాజుపల్లి పరిధిలో ఉన్న సుద్దభావితండాలోని సోమవారం శ్రీ బర్మా వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన స్వామివారి పూజా కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు, దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిల్యానాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గం ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని మనస్పూర్తిగా స్వామి వారిని కోరుకున్నారు. భక్తులు సన్మార్గంలో ప్రయాణించాలంటే దైవచింతన కలిగి ఉండాలని, కష్టాల్లో భక్తులకు అండగా భగవంతుడు ఉంటాడని ఆయన తెలిపారు. స్వామివారిని దర్శనం చేసుకోవడానికి ఆలయానికి భక్తులు భారీగా తరలి వచ్చారన్నారు.



ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి బిక్కునాయక్, హరి నాయక్, మోతిలాల్ నాయక్, బైపాల్ నాయక్, నాగార్జున, సీతానాయక్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మాజి ఎమ్మెల్యే పరామర్శ

*నార్కట్‌పల్లి,జనవరి 30 ప్రభాతవార్త*



చెర్వుగట్టు దేవాలయ మాజి చైర్మన్ యల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన నల్ల వెంకన్న తండ్రి నల్ల నర్సింహ్మా ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందగా ఆయన దశదిన కర్మకు నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం హాజరయి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.వెంకన్న కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఆయన వెంట మాజి సర్పంచ్ సిద్దగోని స్వామి గౌడ్, వేముల నర్సింహ్మా, గడ్డం పశుపతి, నాంపల్లి శ్రీను, శివ, సట్టు సత్తయ్య, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్ముని అడుజాడలలో నడవాలి

*నార్కట్‌పల్లి,జనవరి 30 ప్రభాతవార్త*



జాతిపిత మహాత్మాగాంధి అడుగుజాడల్లో అందరము నడిచి శాంతి, అహింస , సత్యాగ్రహం వంటి సద్గుణాలను అలవరుచుకోవాలని ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ప్రజాపురం సత్యనారాయణలు అన్నారు.సోమవారం జాతిపిత వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని గ్రంధాయలం ఆవరణలో ఉన్న జాతిపిత విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో మండల నాయకులు వడ్డెగోని నర్సింహ్మా, చల్లా సతీష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంది

*నార్కట్‌పల్లి,జనవరి 30 ప్రభాతవార్త*

తెలంగాణలో అన్ని గ్రామాల అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో పథకాలను అమలు చేస్తున్నారని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు.సోమవారం మండలంలోని గోపలాయిపల్లి గ్రామంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన పరిశీలించి అవసరమైన చోటు సూచనలు అందజేశారు.



# రాజాపేట ఏంపీడీవోగా జ్ఞాన ప్రకాష్‌రావు

*రాజాపేట ప్రభాతవార్త:*

యాదాద్రి భువనగిరి జిల్లా జెడ్పి సీఈఓ ఉత్తర్వుల మేరకు సోమవారం రాజాపేట ఇంచార్జ్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా జ్ఞాన ప్రకాష్‌రావు బాధ్యతులు స్వీకరించారు. ఈయన ప్రస్తుతం ఆలేరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు.

# వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని ముందస్తుగా సాధించడం హర్షనీయం

## -రక్షణతో కూడిన ఉత్పత్తికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలి
## -శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ బి.సంజీవ రెడ్డి



**నస్పూర్, ప్రభాతవార్త:**

ఆర్కే6 గని వార్షిక నిర్దేశిత వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని 63 రోజులు ముందస్తుగా సాధించడం హర్షనీయమని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవ రెడ్డి అన్నారు. సోమవారం గని ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అన్ని స్థాయిల ఉద్యోగుల సమిష్టి కృషితో పని చేస్తే ఇలాంటి ఫలితాలే వస్తాయని, ఆర్కే6 గని నిర్దేశిత వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని సంగరేణిలోనే అన్ని గనుల కంటే ముందస్తుగా సాధించిన గనిగా చరిత్ర సృష్టించిందని అన్నారు. ఈ సందర్భంగా జియం గని ఉద్యోగులు, అదికారుల, కార్మిక సంఘాల నాయకులను ప్రత్యేకంగా అభినందించారు. ఇదే ఒరవడిని భవిష్యత్తులో కూడా కొనసాగించాలని, ఉద్యోగులు ఉత్పత్తి, ఉత్పాదకతతో పాటు రక్షణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, శ్రీరాంపూర్‌ను ప్రమాద రహిత ఏరియాగా నిలపడానికి ప్రతి ఒక్క ఉద్యోగి కృషి చేయాలని జియం సూచించారు. అనంతరం పదవీ విరమణ పొందుతున్న శ్రీరాంపూర్ ఏరియా సేఫ్టి ఆఫీసర్ గోసిక మల్లేష్‌ను జియం, ఆర్కే6 గని అధికారులు, ఉద్యోగులు, టిబిజికెఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఆర్కే6 గని ఉద్యోగులు తలసేమియా వ్యాధితో బాధ పడుతున్న సయ్యాది గౌసియాకు 50వేల రూపాయాల ఆర్థిక సమాయం అందించి తాము ఉత్పత్తితో పాటు సమాజ సేవలో కూడా ముందు వరుసలో ఉంటామని నిరూపించుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఏరియా ఉపాధ్యక్షుడు సురేందర్ రెడ్డి, ఏరియా సేఫ్టి ఆఫీసర్ గోసిక మల్లేష్, ఆర్కే 5,6 గ్రూప్ ఏజెంట్ ఏవి రెడ్డి, గని మేనేజర్ ఈ. తిరుపతి, సేఫ్టి ఆఫీసర్ రాం నర్సయ్య, డిప్యూటి మేనేజర్ మర్రి కొమురయ్య, పిట్ ఇంజనీర్ శ్యాం కుమార్, ఇంజనీర్ మహేష్, సంక్షేమాధికారి ఎస్‌పి వర్మ, గని పిట్ సెక్రటరీ చిలుముల రాయమల్లు, టిబిజికెఎస్ నాయకులు పెట్టెం లక్ష్మణ్, వెంగళ కుమారస్వామి, పోశెట్టి గని ఉద్యోగులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ ప్రవేశాలకు విద్యార్థుల నుండి ధరఖాస్తుల ఆహ్వానం

**వలిగొండ, ప్రభాతవార్త :**

వలిగొండ మండల పరిధిలోని లోతుకుంట మోడల్ స్కూల్‌లో (2003-2004) విద్యాసంవత్సరానికి గాను 6వ తరగతిలో ప్రవేశాలకు 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఖాళీల భార్తీ ఆన్‌లైన్‌లో 15.02.2023 వరకు ధరఖాస్తు చేసుకోగలరని విద్యార్థులకు ప్రిన్సిపల్ గోరంట్ల రాము సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఆధార్‌కార్డ్, పాస్ ఫోటోతో తెలంగాణ.ఎంఎస్.సీజీజీ.జీవోవి.ఇన్ అనే వెబ్‌సైట్ నందు ధరఖాస్తు చేసుకోవాలని, 6వ తరగతిలో 100 సీట్లు కలవని ఆన్‌లైన్ ఫీజు రూ.125గా కేటాయించడం జరిగిందని తెలియజేశారు. సమర్పించిన ధరఖాస్తులు పాఠశాల కార్యాలయంలో అందజేయాలన్నారు.

# కొనసాగుతున్న శివస్వాములుకు అన్నదానం

**చౌటుప్పల్, జనవరి 30 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని శ్రీశ్రీశ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయ ప్రాంగణంలోని శివదీక్షా సన్నిదానంలో శివ దీక్షా స్వాములకు సోమవారం జింక కుమార్-మల్లమ్మ దంపతులు అన్నదానం చేశారు. శివ దీక్షా పరులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన పోషకులను శివ స్వాములు ఆశీర్వదించారు. కార్యక్రమంలో గురుస్వాములు ఆదిమూలం శంకర్, జూలు శంకరయ్య, కుక్కల నర్సింహ, బీమగోని శ్రీరాములు, దోటి రమేష్, కొయ్యడ కృష్ణ, వెంకటరమణ, వీరమల్ల దాసు, బూరుగు ప్రభాకర్, ముప్పిడి కృష్ణ, సదానంద, సింగనబోయిన రమేష్, శ్యామల సత్తిబాబు, సుర్వి నరసింహ, మధుసూదన్, వెన్నమల్ల రాజు, అర్చకులు సంతోష్‌కుమార్ తదితరులున్నారు.

# జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి

**రామకృష్ణాపూర్, ప్రభాతవార్త:**

జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా సోమవారం రోజున రామకృష్ణాపూర్ ఠాగూర్ స్టేడియం వద్ద గల మమాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన రాజకీయ పార్టీల నేతలు. ఈ సందర్భంగా రామకృష్ణాపూర్ పట్టణంలోని అన్ని పార్టీల నాయకులు రామకృష్ణాపూర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఎర్రం విద్యాసాగర్ రెడ్డి, కౌన్సిలర్లు పోగుల మల్లయ్య, జాడి శ్రీనివాస్, రెవెల్లి ఓదెలు, గడ్డం సంపత్, కో ఆప్షన్ సభ్యులు యాకుబ్ ఆలీ సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్య, గోపు రాజం, పల్లె రాజు, రాంబాబు, వైశ్య సంఘం నాయకులు ఎల్లంకి సత్తయ్య, భామయ్య, కటకం నాగరాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు యాట్లాడుతూ మహాత్మాగాంధీ కృషి వల్ల స్వాతంత్రం సిద్ధించిందని అహింసా సత్యాగ్రహం ఆయుధాలు స్వాతంత్ర్య పోరాటం చేశారని



దురదృష్టవశాత్తు గాడ్సే చేతిలో చనిపోయారని ఆయన మృతికి సంతాపంగా అమరుల దినోత్సవం జరుపుకుంటున్నం అని గుర్తు చేశారు.

# రామలింగేశ్వర స్వామి గుడిలో అన్నదాన ఆకార్యక్రమం

**మోత్కూరు ప్రభాతవార్త:**

ప్రతీ సోమవారం శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవస్థానం కమటీ మోత్కూర్ ఆధ్వర్యంలో నిర్వహింపబడుతనన అన్నదానం కార్యక్రమంలో భాగంగా మోత్కూర్ ముదిరాజ్ సంఘం డైరెక్టర్ నల్ల నాగయ్య, మంగమ్మ దంపతుల సౌజన్యంతో సోమవారం శ్రీ భావని రామలింగేశ్వర దేవస్థానం కమటీ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా అన్నదాతలు న్నల నాగయ్య, మంగమ్మ దంపతులను ఆలయ కమిటీ అధ్యక్షుడు గుండగొని రామచంద్రు గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి కాపుపోతుల వెంకన్న, సభ్యులు కోలా శ్రీను, ఉయ్యాల అంజయ్య, బీసు యాదగిరి, కోమటి మత్స్యగిరి, కోమటి జనార్ధన్, బొల్లెపల్లి సీతయ్య, మర్రి ఆనందం, లోడే యాదగిరి, తొట్ల యాదయ్య, అన్నెపు నర్సింహ, భక్తులు నల్ల సతీష్, నలిగొండ సైదులు, బుంగపట్లు యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# జూలకంటి పులీందర్‌రెడ్డిఆశయాలు సాధిస్తాం

**మునగాల, జనవరి 30 ప్రభాతవార్త**

మాజీ సర్పంచ్, యువజన సంఘం డివిజన్ నాయకులు జూలకంటి పులీందర్‌రెడ్డి 10వ వర్ధంతిని సోమవారం మండల పరిధిలోని నర్సింహుల గూడెంలో సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పులీందర్‌రెడ్డి స్మారక స్థూపం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పులీందర్‌రెడ్డి గ్రామంలో పేద ప్రజల కోసం పనిచేస్తున్న క్రమంలో గ్రామ ప్రజలు ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో పులీందర్‌రెడ్డిని గెలి



పించాలన్నారు. పులీందర్‌రెడ్డి గెలిచిన తరువాత గ్రామాభివృద్ధి కోసం కృషి చేస్తుండగా కాంగ్రెస్ గుండాలు దారి కాచి దారుణంగా హత్య చేశా డన్నారు. అమరుల ఆశయాలు సాధించాలని, పార్టీ అభివృద్ధికి కార్య కర్తలంతా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జూలకంటి విజయలక్ష్మి, రాపోలు సూర్యనారాయణ, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీజి వర్ధంతి

**మునగాల, జనవరి 30 ప్రభాతవార్త**

అహింస, సత్యాగ్రహం అనే ఆయుధాలతో రవి అస్తమించని సామ్రాజ్యాన్ని గడగడలాడించిన స్వాతంత్ర్య సమరయోధుడు, జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు సోమవారం మండల కేంద్రంలో మండల ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ గ్రేటర్ మునగాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి మహాత్మునికి నివాళులు అర్పించారు.

# బీఆర్‌ఎస్‌లో చేరికలు

**అనంతగిరి, జనవరి 30 ప్రభాతవార్త**



మండల పరిధిలోని పాలవరం తండాకు చెందిన 12 కుటుంబాలు సోమవారం కోదాడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గింజుపల్లి రమేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. కార్యకర్తలకు ఎప్పుడు ఆపద వచ్చినా పార్టీ అండగా ఉంటుంద న్నారు. పార్టీ అభివృద్ధి, బలోపేతానికి కృషి చేసిన వారికి పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మురళి, సతీష్, వెంకన్న, నాగులు, రాంబాబు, గోరియ, రాంబాబు, నవీన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రూ. 25 వేలు విరాళం

**నడిగూడెం, జనవరి 30 ప్రభాతవార్త**

స్థానిక శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో భోజనశాల నిర్మాణానికి మండల కేంద్రమైన నడిగూడెంకు చెందిన మొరిశెట్టి వెంకటరమణారావు - ఉషారాణి దంపతులు రూ. 25 వేలు సోమవారం విరాళంగా ప్రకటించారు. సాయి సేవా సమితి ట్రస్టు సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్ష, కార్య దర్శులు మండవ వెంకటేశ్వరరావు, అనంతుల కృష్ణయ్య, ఆలయ అర్చకులు రాజశేఖరశర్మ, సభ్యులు భిక్షం, మహేష్, ఉపేందర్ పాల్గొన్నారు.

# జోడో యాత్ర విజయవంతం పట్ల హర్షం

**మోత్కూరు, ప్రభాతవార్త :**

మోత్కూర్ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ పాదయాత్ర కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు 4వేలు కిలోమీటర్ల యాత్ర ద్విగిజయంగా ముగిసిన సందర్భంగా రాహుల్ గాంధీకి, ఆ రామలింగేశ్వర స్వామి వారి ఆశీస్సులు ఉండాలని, రాబోయే ఎన్నికల్లో ఆయన ప్రధాన మంత్రి కావాలని పూజలు నిర్వహించిన టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగొని రామచంద్రుగౌడ్, ఆయనతోపాటు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కారు పోతుల వెంకన్న గౌడ్, టౌనన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అన్నేపు నరసింహ, పన్నాల శ్రీనివాసరెడ్డి, బద్దం నాగార్జున్‌రెడ్డి, బుంగపట్ల యాకయ్య, పట్టూరి అంజయ్య, సురకంటి కృష్ణారెడ్డి, ఉయ్యాల అంజయ్య, కోల శ్రీనివాస్, కొప్పుల రవీందర్‌రెడ్డి, కోమటి జనార్ధన్, లోడే యాదగిరి, బందెల రవి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గ్రామ శాఖల ఏర్పాటు

**చింతపల్లి,30జనవరి,ప్రభాతవార్త:**

చింతపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం గోడుకొండ్ల ,పోలెపల్లి గ్రామాలలో కాంగ్రెస్ గ్రామశాఖలను ఏర్పాటుచేయడం జరిగింది. గోడుకండ్ల గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఖలీల్‌బేగ్, ప్రధాన కార్యదర్శిగా మొగుతాల మోహన్ కోశాధికారిగా పాలకుర్ల రాజేష్,పోలెపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడిగా కోడిదూటి శంకర్, ప్రధాన కార్యదర్శిగా కర్నకంటి కుమార్, కోశాధికారిగా కాసుకుల రాజును ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం,జిల్లా నాయకులు దొంతం సంజీవరెడ్డి,ఎంపిపి పవన్‌కుమార్, గడ్డం పురుషోత్తంరెడ్డి, అంగిరేకుల గోవర్ధన్, ఎరుకల వెంకటయ్యగౌడ్, సింగిల్‌విండో చైర్మన్ ఎల్.వెంకటయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కాసారను శ్రీను, గుండ్లపల్లి నర్సిరెడ్డి,కోఆప్షన్ నెంబర్ జహంగీర్, చింతపల్లి ఉప సర్పంచ్ సలీం, సింగిల్‌విండో వైస్ చైర్మన్ నల్ల సుదాకర్‌రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్‌యాదవ్,సర్పంచ్ జితేందర్‌రెడ్డి, కొండల్ యాదవ్, పల్లె వెంకటయ్య, నరసింహ్మా,మాజి ఎంపిపి రవికుమార్ పాల్గొన్నారు.

# ఫిబ్రవరిలో పోడుభూముల పట్టాల పంపిణీ

## వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు

## సత్యవతి రాథోడ్, ఇంద్రకరణ్‌రెడ్డి

*ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ*

ఫిబ్రవరి నెలలో పోడు భూముల పట్టాలను అర్హులకు పంపిణీ చేయడం జరుగుతుందని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ, గిరిజన అభివృద్ధి శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమం, గిరిజన అభివృద్ధి శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, రాష్ట్ర అటవీశాఖ మంత్రి ఇంద్రకరణ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి రాష్ట్ర స్థాయి ఉన్నతస్థాయి అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్‌లతో కంటివెలుగు, మన ఊరు మనబడి, పోడు భూములు, పామ్‌ఆయిల్, ఉపాధ్యాయుల బదిలీలు, జి.ఓ.58,59 లపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ ఫిబ్రవరిలో పోడు భూములకు పట్టాల పంపిణీ కార్యక్రమం ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతుందని, దీనికి అవసరమైన చర్యలు అధికారులు పూర్తి చేయాలని మంత్రి సూచించారు. అడవులను సంరక్షిస్తూనే చట్టంకు లోబడి సాగు చేస్తూన్న గిరిజన, గిరిజనేతర రైతులకు పోడు భూముల పట్టాలను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. జిల్లాల వారీగా మరొకమారు సమీక్షించుకుని అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం




చేయాలని తెలిపారు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ, పెద్దఎత్తున చర్చ జరిగి సబ్ కమిటీ ఏర్పాటు చేసి సమస్యను కొలిక్కి తీసుకొని రావడం జరిగిందన్నారు. పోడు భూముల పట్టాల పంపిణీ అనంతరం మరో ఇంచ్ భూమి కూడా ఆక్రమణకు గురి కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌లకు ఆయన సూచించారు. గ్రామాలలో ప్రజాప్రతినిధులు, అన్నిపక్షాల ప్రతినిధులతో తదుపరి గ్రామాలో అటవీ సంరక్షణకు కట్టుబడి ఉండేలా, తదుపరి ఆక్రమణ కాకుండా తీర్మానం చేయాలని తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాలను తూచ తప్పకుండా పాటిస్తూ అర్హులందరికీ పోడు పట్టాల పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. గ్రామసభల తీర్మానాలు, ఎస్.డి.ఎల్.సి మధ్య ఉన్న వ్యత్యాసంపై జిల్లాలలో కలెక్టర్‌లు సమీక్షించాలని, గిరిజనులకు సంబంధించి చట్టం ప్రకారం అర్హతలు ఉంటే తప్పని సరిగా ఆమోదించాలని సీఎస్ పేర్కొన్నారు. పోడు భూముల పట్టాల కోసం వచ్చిన దరఖాస్తు తిరస్కరించే పక్షంలో దానికి గల కారణాలను స్పష్టంగా తెలియజేయాలని సీఎస్ అన్నారు. జిల్లాలో కలెక్టర్‌లు ముందస్తుగా సబ్ డివిజనల్ లెవెల్ కమిటీ పూర్తి చేసిన దరఖాస్తులను జిల్లాస్థాయి కమిటీలో ఆమోదించి ఫిబ్రవరి 6 నాటికి పోడు భూముల పట్టాలు ప్రింటింగ్ పూర్తి చేసి ముఖ్యమంత్రి నిర్ణయించే తేది నుండి పంపిణీ కోసం సన్నద్ధంగా ఉండాలని సీఎస్ ఆదేశించారు. ప్రజల దశాబ్దాల కలను ప్రభుత్వం సాకారం చేస్తూ పట్టాలు పంపిణీ చేస్తుందని, జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరాలని, ఎస్.డి.ఎల్.సి హోల్డ్ లో పెట్టిన దరఖాస్తులు, తిరస్కరించిన దరఖాస్తులను కలెక్టర్ లు మరోమారు పరిశీలించి సరియైన ఆధారాలు ఉంటే ఆమోదించాలని సీఎస్ ఆదేశించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కంటి వెలుగు, టీచర్ల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ, మన ఊరు మన బడి, ఆయిల్ పామ్‌సాగు అంశాల పై కలెక్టర్ లతో సీఎస్ చర్చించారు. కంటి వెలుగు శిబిరాల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 12,81,774 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 2.94 లక్షల మంది రీడింగ్ కళ్ళద్దాలు పంపిణీ చేశామని, 2.05 లక్షల మంది ప్రజలకు ప్రిస్క్రిప్షన్ కళ్ళద్దాల ఆర్డర్ చేశామన్నారు. రాష్ట్రంలో చేపట్టిన ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతుల ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరిగే విధంగా కలెక్టర్లు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, జిల్లాలో ఉపాధ్యాయుల నుంచి అభ్యంతరాలు, ఫిర్యాదు స్వీకరణకు గ్రీవెన్స్ విభాగం ఏర్పాటు చేయాలని సీఎస్ సూచించారు. జిల్లాలో ఉపాధ్యాయులు కోసం ప్రత్యేకంగా మెడికల్ బోర్డు, సదరం క్యాంపు ఏర్పాటు చేయాలని అన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా మన ఊరు మన బడి కింద పూర్తి చేసిన పాఠశాలలను ఫిబ్రవరి 1న పండుగ వాతావరణంలో ప్రారంభించాలని, విద్యార్థులు, తల్లితండ్రులను భాగస్వామ్యం చేయాలని, ప్రజాప్రతినిధులు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా 57 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు పెంచడం జరిగిందని, మార్చి చివరి నాటికి మరో 60 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

జిల్లాలలోని 20 వేల ఎకరాల భూమిలో డ్రిప్ ఇరిగేషన్ పరిపాలన అనుమతులు జారీ చేసామని, సదరు భూములలో త్వరగా డ్రిప్ ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, అందుబాటులో ఉన్న నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్లకు సీఎస్ సూచించారు. ఈవీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ టి.వినయ్ క్రిష్ణారెడ్డితో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా, అదనపు కలెక్టర్(రెవెన్యూ) భాస్కర్ రావు, అటవీ శాఖ కన్జర్వేటర్ శివానీ డోగ్రా, డిఎఫ్ఓ రాంబాబు, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఇంఛార్జి అధికారి రాజ్ కుమార్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.కొండల్‌రావు, విద్యాశాఖ అధికారి బిక్షపతి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంగీత లక్ష్మి పాల్గొన్నారు.

# వైభవంగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

## కొనసాగుతున్న భక్తుల రద్దీ

*నార్కట్‌పల్లి, జనవరి 30 ప్రభాతవార్త*

తెలంగాణ శైవక్షేత్రంగా విరాజిల్లుతూ భక్తుల కొంగుబంగారంగా భాసిల్లుతున్న చెర్వుట్టు శ్రీశ్రీ పార్వతీ జడలరామలింగేశ్వర స్వామి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా సోమవారం తెల్లవారుఝామున శేషవాహనసేవను నిర్వహించి స్వామి వారి ఊరేగింపు నిర్వహించారు. మేళ తాళాలతో ఆలయ ప్రాంగణంలో శేష వాహనంపై వేంచేసి ఉన్న స్వామి వారిని దర్శించుకోడానికి భక్తులు బారులు తీరారు. నిత్యకైంకర్యాల అనంతరం బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం గవ్యాంత మార్జనలు, సూర్యనమస్కారాలు, దీక్షా హోమములు, రుద్ర హోమములు, బలిహరణ, సదస్యం వేదస్వస్తి, సరస్వతీ పూజ, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, మహానివేదన, నీరాజన మంత్రపుష్పము, ఆంజనేయస్వామి వారికి లక్ష తమలపాకుల పూజ, సాయంకాలం దీక్షా హోమములు, శ్రీసూక్త హోమములు, బలిహరణ, నీరాజన మంత్ర పుష్పములు అనంతరం తీర్థ ప్రసాద వినియోగములు నిర్వహించారు.



కార్యక్రమాలలో దేవాలయ కార్యనిర్వహణాధికారి ఎస్.నవీన్, ఆలయ ప్రధానార్చకులు పి.రామలింగేశ్వర శర్మ, పర్యవేక్షకులు తిరుపతి రెడ్డి, ఆలయ సిబ్బంది ఇంద్రసేనా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శంకర్, వంశీ తదితరులు, అధికారులు, ఆలయ సిబ్బంది, అర్చకబృందం మరియు భక్తులు పాల్గొన్నారు.

# విఓఏ, మెప్మాల సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుంది

*కోదాడ రూరల్, జనవరి 30 ప్రభాతవార్త*

ప్రభుత్వ పథకాలు క్షేత్ర స్థాయిలో పటిష్టంగా అమలు కావడంలో విఓఎలు, మెప్మా సంఘాల సేవలు అమూల్య మైనవని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.



సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాల్లో పని చేస్తున్న విఓఎల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విఓఎల సమస్యలన్నింటిని ప్రభుత్వం పరిష్కరిస్తుందన్నారు. ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరే విధంగా కృషి చేయాలన్నారు. గ్రామాభివృద్ధిలో స్థానికంగా ఉండే అధికారులదే కీలకపాత్ర ఉంటుందన్నారు. సమసల్యన్నింటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు. ఇన్సూరెన్స్ అందరికీ అందేలా చూస్తానన్నారు. జీతం పెంపు తదితర అంశాలను ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. వేతనాల పెంపు, రెగ్యులరైజేషన్ తదితర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ సందర్భంగా వివోఎలకు కుటుంబ సభ్యునిగా చీరెలు పెట్టి ఆదరించారు. అనంతరం ఎమ్మెల్యేలకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డి ఎ పిడి కిరణ్‌కుమార్, మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి, ఎంపిపి చింతా కవితారెడ్డి, ఆవుల రామారావు, కల్లూరి పద్మజ, వెంపటి గురూజి, తొగరు రమేష్, ఉపేందర్‌గౌడ్, గన్నా నర్సింహారావు, విఓఎలు, మెప్మా సంఘాల నాయకురాలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఆర్జీలను త్వరితగతిన పూర్తి చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

*ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ*



ప్రజావాణిలో వచ్చే ఆర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదీదారుల నుండి 67అర్జీలను స్వీకరించి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఇందులో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ధరణి, దళితబంధు, సదరం సర్టిఫికెట్‌లు, అర్‌ఖీఅర్ ప్యాకేజీ సంబంధించినవి, ఇతర శాఖలకు సంబంధించిన విజ్ఞప్తులు వచ్చాయి. అట్టి విజ్ఞప్తులను ఆయా శాఖాధికారులకు అందజేస్తూ ప్రతి ఆర్జిని ప్రజావాణి వెబ్ పోర్టల్‌లో నమోదు చేయడం జరుగుతుందని, జిల్లా అధికారులు తమ శాఖకు సంబంధించి వచ్చిన ఆర్జీలను పెండింగ్ లేకుండా పరిష్కరించి వెబ్ పోర్టల్ నందు అప్ డేట్ చేయాలని సూచించారు. తమ పరిధిలోలేని ఆర్జీల పరిష్కారం కోసం సంబంధితులకు తగు సలహాలు, సూచనలు ఇవ్వాలని అన్నారు.